1st Year Happy Work Anniversary.

షణ్ముఖ

SHANMUKHAVELUGU

RNI : APTEL / 2023 / 89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు

తెలుగు దినపత్రిక

Good for Health

Best for Readers

THE POWER OF RK PEN

సంపుటి : 2 సంచిక : 338 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ ఆదివారం 07 డిసెంబర్ 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 338 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Sunday 07 December 2025 PAGES : 8 PRICE : 3/-


## హిందూ సంప్రదాయాలను అపహాస్యం చేయడం అలవాటైపోయింది



(షణ్ముఖ వెలుగు, అమరావతి,డిసెంబర్ 06)

హిందూ సంప్రదాయాలు, ఆచారాలను అపహాస్యం చేయడం కొన్ని వర్గాలకు ఆనవాయితీగా మారిందని జనసేన అధినేత, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. తమిళనాడులోని తిరుప్పరంకుంద్రం ఘటనపై ఆయన స్పందించారు. "హిందూ సంప్రదాయాలు, ఆచారాల్లా ఇతర మతపరమైన కార్యక్రమాలనూ అపహాస్యం చేసేంత ధైర్యం చేస్తారా? తిరుప్పరంకుంద్రం కార్తికేయస్వామి ఆలయాన్ని ఆరు పుణ్యస్థలాల్లో మొదటిదిగా పరిగణిస్తారు. తమిళ మాసం కార్తిగైలో కొండపై దీపాలు వెలిగించడం హిందువుల పురాతన సంప్రదాయం. నేడు భారతదేశంలోని హిందువులు తమ విశ్వాసాన్ని ఆచరించడానికి, వారి ఆచారాలను నిర్వహించడానికి న్యాయపరమైన జోక్యాలను కోరాల్సి రావడం విచారకరం. నిర్ణయాత్మక న్యాయపోరాటంలో గెలిచిన తర్వాత కూడా భక్తులు తమ సొంత ఆస్తిపై సరళమైన, శాంతియుత కర్మను నిర్వహించలేకపోతే వారి సొంత దేశంలో నిజంగా రాజ్యాంగన్యాయం ఎక్కడ లభిస్తుంది? దీపథూన్ వద్ద కార్తిగై దీపాన్ని వెలిగించే హక్కును మద్రాసు హైకోర్టు ధ్రువీకరించింది. ఏదైనా మతపరమైన పండుగను ఒక వారం ఆలస్యంగా మార్చవచ్చా? హక్కును పొందినా ఆచారాన్ని కోల్పోయాం. భక్తులు తమ సొంత దేవాలయాలు, మతపరమైన వ్యవహారాలను చురుగ్గా నిర్వహించేందుకు సనాతన ధర్మరక్షా బోర్డు అవసరం. హిందువులు కుల, ప్రాంతీయ, భాషాపరమైన అడ్డంకుల ద్వారా వేరైనంత కాలం హిందూమతం, ఆచారాలపై అపహాస్యం, అవమానాలు కొనసాగుతూనే ఉంటాయి" అని పేర్కొన్నారు.

## 'పది' ప్రమాణాల సీఎం నీతీశ్‌కు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ గుర్తింపు



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,డిసెంబర్ 06)

బిహార్ ముఖ్యమంత్రిగా ఇటీవల పదో విడత ప్రమాణం చేసిన నీతీశ్‌కుమార్ ఘనతకు శుక్రవారం లండన్‌కు చెందిన 'వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్' గుర్తింపు లభించింది. జేడీయూ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు సంజయ్ ఝా ఈ విషయాన్ని 'ఎక్స్' ద్వారా ప్రకటించారు. "నీతీశ్ అసాధారణమైన మైలురాయిని చేరుకోవడానికి లభించిన ఈ గుర్తింపు, అభినందన గర్వకారణం. దేశ ప్రజాస్వామ్య ప్రయాణంలో ఇది అరుదైన ప్రత్యేకత" అని ఆయన పేర్కొన్నారు. 2000లో మొదటిసారిగా సీఎం పదవీ బాధ్యతలు చేపట్టిన నీతీశ్.. మెజారిటీ నిరూపించుకోలేక వారం రోజుల వ్యవధిలోనే వైదొలగాల్సి వచ్చింది. ఆ తర్వాత 2005లో మళ్లీ ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసి, మధ్యలో స్వల్పకాలం (2014) మినహా ఇప్పటిదాకా ఆ పదవిలో కొనసాగుతున్నారు. తన రాజకీయ ప్రయాణంలో నీతీశ్ సందర్భానుసారం ఇటు మహాగఠ్‌బంధన్‌తో, అటు ఎన్డీయేతోనూ కలిసి నడిచారు.

## 9 నోట్ల దొంగతనానికి 14 కోట్లు రాజీనా? జగన్‌పై ఆనం ఫైర్

**జగన్ మాఫియా నాయకుడే కానీ, రాజకీయ నాయకుడు కాలేడన్న ఆనం**

**పాల చుక్క లేకుండా నెయ్యి తయారుచేశారని ఎద్దేవా**

**తిరుమల ప్రక్షాళనకు చంద్రబాబు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని వెల్లడి**

(షణ్ముఖ వెలుగు, అమరావతి,డిసెంబర్ 06)

వైసీపీ అధినేత జగన్ పై దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. జగన్ ఒక మాఫియా నాయకుడే తప్ప, ఎప్పటికీ రాజకీయ నాయకుడు కాలేరని తీవ్రంగా దుయ్యబట్టారు. తిరుమల శ్రీవారి సొమ్మును కూడా దోచుకున్నారని, దొంగే దొంగ అని అరిచినట్టుగా జగన్ ప్రవర్తన ఉందని ఆయన మండిపడ్డారు. ఈరోజు ఎన్టీఆర్ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆనం మాట్లాడారు.తిరుమల పరకామణిలో కేవలం 9 నోట్లు దొంగిలించిన కేసులో రూ.14 కోట్లకు ఎలా రాజీ కుదిర్చారని జగన్‌ను ప్రశ్నించారు. వందల కోట్ల విలువైన ఆస్తులను



వైసీపీ నేతల పేర్ల మీద రాయించుకుని, లోక్ అదాలత్‌లో రాజీ చేయించారని ఆరోపించారు. వీడియో సాక్ష్యాలున్నా దీన్ని చిన్న దొంగతనమని జగన్ కొట్టిపారేయడం విడ్డూరంగా ఉందన్నారు. "దేవుడి సొమ్ము దోచిన దొంగను దోచుకుని, ఆ దొంగలకే పెద్దన్నలా నిలిచిన వ్యక్తి జగన్" అని తీవ్రంగా విమర్శించారు.

వైసీపీ హయాంలో జరిగిన కల్తీ నెయ్యి వ్యవహారాన్ని కూడా ఆనం ప్రస్తావించారు. ఒక్క చుక్క పాలు కూడా లేకుండా నెయ్యి తయారు చేయడం ప్రపంచంలోనే 9వ వింత అని ఎద్దేవా చేశారు. ఈ కల్తీ నెయ్యికి టెండర్లు పిలిచి, కొనుగోలు ఆర్డర్ ఇచ్చింది వైసీపీ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం వచ్చిన -మిగతా 2లో

## మంత్రి నారా లోకేశ్ ను అభినందించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

**విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌పై జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రశంసలు**

**విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావడంపై అభినందనలు**

**మెగా పేరెంట్-టీచర్ మీటింగ్స్ నిర్వహణను ప్రత్యేకంగా కొనియాడిన పవన్**



(షణ్ముఖ వెలుగు, అమరావతి,డిసెంబర్ 06)

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పనితీరుపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రశంసలు కురిపించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావాలనే ధృడ సంకల్పంతో లోకేశ్ చేస్తున్న కృషి అభినందనీయమని ఆయన కొనియాడారు. విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో, అధునాతన సదుపాయాలు కల్పించి, పోషక విలువలతో కూడిన ఆహారాన్ని, నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని పవన్ కల్యాణ్ అన్నారు. ఈ సంస్కరణల ప్రక్రియలో తల్లితండ్రులను, ఉపాధ్యాయులను భాగస్వాములను చేసేందుకు నిర్వహిస్తున్న 'మెగా పేరెంట్-టీచర్ మీటింగ్స్' -మిగతా 2లో

## భారత్‌కు.. త్వరలో 40వేల ఇజ్రాయెల్ 'లైట్ మెషిన్ గన్స్'



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,డిసెంబర్ 06)

వచ్చే ఏడాది ఆరంభంలో దాదాపు 40వేల లైట్ మెషిన్ గన్స్ ను భారత్‌కు సరఫరా చేయనున్నట్లు ఇజ్రాయెల్‌కు చెందిన రక్షణ పరికరాల సంస్థ ఇజ్రాయెల్ వెపన్ ఇండస్ట్రీస్ వెల్లడించింది. వీటితో పాటు దాదాపు 1.70లక్షల కార్బైన్‌లకు సంబంధించిన ఒప్పందం ఖరారు చివరి దశలో ఉందని తెలిపింది. పిస్టల్స్, రైఫిల్స్, మెషిన్ గన్స్ సహా ఇతర రక్షణ ఉత్పత్తులను మార్కెట్ చేసుకునేందుకు భారత హోంశాఖలోని వివిధ ఏజెన్సీలతో సంప్రదింపులు చేస్తున్నట్లు పీటీఐ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఐడబ్ల్యూఐ సీఈవో షుకి స్క్వార్ట్జ్ పేర్కొన్నారు."గతేడాది చేసుకున్న ఒప్పందం ప్రకారం 40 వేల లైట్ మెషిన్ గన్స్‌ను తొలుత అందించే ప్రయత్నాలు చేస్తున్నాం. ఇప్పటికే పరీక్షలు, తనిఖీలు పూర్తికాగా.. ఉత్పత్తి కోసం లైసెన్స్ పొందాము. వచ్చే ఏడాది ప్రారంభంలో తొలి బ్యాచ్‌ను అందించాలని ప్రయత్నిస్తున్నాం. క్లోజ్ క్వార్టర్స్ బ్యాటిల్ (సీక్యూబీ) కార్బైన్స్ టెండర్‌లో భారత్ ఫోర్జ్ ప్రైమరీ బిడ్డర్ కాగా.. తమ సంస్థ రెండో బిడ్డర్. ఈ ఒప్పందంపై సంతకాలు చేసే దశలో ఉన్నాం. ఈ ఏడాది చివరి లేదా వచ్చే ఏడాది ప్రారంభం నాటికి ఖరారు అవుతు ందని ఆశిస్తున్నాం" అని ఐడబ్ల్యూఐ సీఈవో వెల్లడించారు. -మిగతా 2లో

## భారత్ బంధాలను వీటో చేసే అధికారం ఏ దేశానికీ లేదు: జైశంకర్

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,డిసెంబర్ 06)

ప్రపంచంలో ఏ దేశంతోనైనా సంబంధాలు ఏర్పరచుకునే హక్కు, స్వేచ్ఛ భారత్‌కు ఉన్నాయని విదేశాంగ మంత్రి జై శంకర్ అన్నారు. భారత్ బంధాలను వీటో చేసే అధికారం ఏ దేశానికీ లేదని వ్యాఖ్యానించారు. ప్రపంచంలో ఒడుదొడుకులు కొనసాగుతున్నా.. భారత్-



రష్యా సంబంధాలు స్థిరంగా ఉన్నాయన్నారు. శనివారం హిందుస్థాన్ టైమ్స్ లీడర్‌షిప్ సమ్మిట్‌లో జైశంకర్ మాట్లాడారు.

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత్‌లో పర్యటించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో రష్యాతో బంధం కారణంగానే అమెరికా- భారత్‌ల వాణిజ్య ఒప్పందం మరింత క్లిష్టంగా మారిందా? అని విలేకరి ప్రశ్నించారు. దీనికి విదేశాంగ మంత్రి బదులిస్తూ.. 'వీలైనంత ఎక్కువ దేశాలతో సహకారాన్ని కొనసాగించడం భారత్‌కు ఎంతో కీలకం. ప్రపంచంలో తన స్థానాన్ని బలోపేతం చేసుకునేందుకు ఎవరితో సంబంధాలు కొనసాగించాలని ఎంపిక చేసుకునే స్వేచ్ఛ ఉంది. గత 70-80 ఏళ్లుగా ప్రపంచం చాలా ఎత్తుపల్లాలు చూసింది. కానీ, భారత్-రష్యాల మధ్య బంధం స్థిరంగా కొనసాగుతోంది' అని అన్నారు. దౌత్యం అంటే మరొకరిని -మిగతా 2లో

## రూపాయి పతనం.. నిర్మలా సీతారామన్ కీలక వ్యాఖ్యలు

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,డిసెంబర్ 06)

భారత రూపాయి మారకం విలువ అమెరికన్ డాలర్‌తో పోలిస్తే జీవనకాల కనిష్ఠాలకు పతనమవుతోంది. రూపాయి విలువ 90.70-91 మార్క్‌ను తాకనుందని మార్కెట్ విశ్లేషకులు అంచనా



వేస్తున్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కీలక వ్యాఖ్యలు చేశారు. రూపాయి పతనం పూర్తిగా ప్రతికూలమేమీ కాదని, ఇలాంటి పరిస్థితులు ఎగుమతిదారులకు ప్రయోజనకరమేనని వెల్లడించారు. ఈ మేరకు హిందుస్థాన్ టైమ్స్ లీడర్‌షిప్ సమ్మిట్‌లో మాట్లాడారు. ఆర్థిక వ్యవస్థ మూలాలు బలంగా ఉన్నాయని మంత్రి అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కంటే.. -మిగతా 2లో

## ఈ సమావేశాల్లో కూడా ఎంపీలు బుద్ధిమంతులుగా కూర్చుంటున్నారు: షర్మిల

**రాష్ట్ర ఎంపీలపై ఏపీ పీసీసీ చీఫ్ షర్మిల తీవ్ర ఆగ్రహం**

**పార్లమెంటులో రాష్ట్ర హక్కుల గురించి మాట్లాడటం లేదని విమర్శ**

**ఎంపీలు మోదీకి రబ్బర్ స్టాంపుల్లా మారారని ఆరోపణ**

**ఇప్పటికైనా విభజన హామీలపై నోరు విప్పాలని డిమాండ్**



(షణ్ముఖ వెలుగు, అమరావతి,డిసెంబర్ 06)

ఆంధ్రప్రదేశ్ ఎంపీలు రాష్ట్ర ప్రయోజనాలను పక్కనపెట్టి, ప్రధాని నరేంద్ర మోదీ మెప్పు కోసం పనిచేస్తున్నారని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పార్లమెంటులో రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై నోరు మెదపకుండా, బీజేపీకి బినామీలుగా, మోదీ చేతిలో కీలుబొమ్మలుగా -మిగతా 2లో

## పొదిలిలో ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి



(షణ్ముఖ వెలుగు, పొదిలి, డిసెంబర్ 6)

పొదిలి మండల ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఏబీఎం స్కూల్ ఆవరణలో ఆయనకు ఘనమైన నివాళులర్పించారు. సమానత్వం, న్యాయం, విద్య, స్వాభిమానం కోసం ఆయన సాగించిన అచంచల పోరాటం భారత ప్రజాస్వామ్యానికి శాశ్వత దారిదీపంగా నిలిచింది. అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చూపిన మార్గం కొట్లాది మందికి నేటికీ ప్రేరణగా మారింది. ఈ కార్యక్రమంలో వేల్పుల సురేష్, ముక్కర కిరణ్, కరటపు అశోక్, బుదాల బెంజిమెన్, బుదాల కమలాకర్, తంగిరాల ఆఫ్రెస్, వేల్పుల చైతన్య, వి ఎలీషా, జి ఆరోను, జి నాగులు, జి రాజారత్నం, గుడిపాటి ప్రసాద్, దాస్, జడ్సన్, జి మహేష్ బాబు, జి సుధీర్, వి జోసెఫ్, వి నాగ చైతన్య, జి సన్నీ, టి దేవా, వి సైమన్ రాజ్, వి అనొష్, అంథోని, దిలీప్ పాల్గొన్నారు.

## అంబేడ్కర్ ఆలోచనలు, సిద్ధాంతాలు అత్యంత మార్గదర్శకం

### జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 6)

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ బి ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా శనివారం జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో జిల్లా ఎస్పీ, పోలీస్ అధికారులు ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అంబేద్కర్ భారత రాజ్యాంగ ఔన్నత్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని ప్రపంచవ్యాప్తంగా విస్తరించిన మహానుభావులన్నారు. ఆయన సంఘ సంస్కర్త, రాజనీతిజ్ఞుడిగా అణగారిన వర్గాల అభ్యుదయానికి, కుల నిర్మూలనకు అహర్నిశలు శ్రమించారన్నారు. దళితులు, గిరిజనులు, బహుజనుల సామాజిక హక్కుల కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి అయిన అంబేడ్కర్ స్త్రీల హక్కుల కోసం కూడా ప్రత్యేకంగా కృషి చేశారన్నారు. వివక్షను తొలగిస్తూ, ప్రతి వర్గానికీ సమాన న్యాయం అందేలా రాజ్యాంగాన్ని రూపుదిద్దారని, చట్టం ముందు అందరూ సమానమనే తిరుగులేని హక్కును దేశ పౌరులకు ప్రసాదించిన మహాత్ముడని అన్నారు. ఈ హక్కుల పరిరక్షణ కోసం పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. అంబేడ్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ నెరవేర్చే దిశగా పయనించి, శక్తిమంతమైన దేశ నిర్మాణంలో తోడ్పడాలని ఎస్పీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్బి డిఎస్పీ చిరంజీవి, ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీ రమణ కుమార్, ఎఆర్ డిఎస్పి కె శ్రీనివాసరావు, సీఐలు శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, నాగరాజు, శ్రీనివాసరావు, శ్రీకాంత్ బాబు, సుధాకర్, పాండు రంగారావు, ఆర్ఐ రమణరెడ్డి, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థిని కుటుంబానికి రూ.3 లక్షల చెక్కు అందచేసిన గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, డిసెంబర్ 6)

అర్ధవీడు మండలం, వెలగలపాయ గ్రామానికి కొటారి మనోహరమ్మ కుమార్తె కొటారి కర్ణ రాచర్ల అంబేద్కర్ గురుకుల పాఠశాలలో పదవ తరగతి చదువుతుండగా ఆగష్టు 16 వ తేదీన అనారోగ్యంతో బాధపడుతూ మరణించింది. జరిగిన సంఘటనను గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి గారు బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని రాష్ట్ర మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన మంత్రి ప్రభుత్వం నుండి రూ.3 లక్షలు మంజూరు చేయించారు. గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి శనివారం ఉదయం పట్టణంలోని తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో చెక్కును చిన్నారి కొటా కర్ణ, తల్లి మనోహరమ్మ వారి కుటుంబ సభ్యులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో అర్ధవీడు మండల టీడీపీ నాయకులు బియ్యాల నారాయణ, పాఠశాల ప్రిన్సిపాల్ మేరీ మంజులదేవి, తదితరులు పాల్గొన్నారు.

## మొదటి పేజీ తరువాయి

## మంత్రి నారా లోకేశ్ ను అభినందించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

ఎంతో కీలకమని అభిప్రాయపడ్డారు. ఇటువంటి సమావేశాల్లో తాను పాల్గొనడం ఆనందంగా ఉందని పవన్ కల్యాణ్ తెలిపారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు మంత్రిగా లోకేశ్ చూపుతున్న చొరవను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. నిన్న ఏపీ వ్యాప్తంగా మెగా పేరెంట్–టీచర్ మీటింగ్స్ జరగడం తెలిసిందే. చిలకలూరిపేటలో జరిగిన మెగా పేరెంట్–టీచర్ మీటింగ్ లో పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. అందుకు గాను పవన్ కు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ క్రమంలో స్పందిస్తూ పవన్ కల్యాణ్ పై విధంగా అభినందనలు తెలిపారు.

## ఈ సమావేశాల్లో కూడా ఎంపీలు బుద్ధిమంతులుగా కూర్చుంటున్నారు: షర్మిల

మారారని ఆమె తీవ్ర ఆరోపణలు చేశారు. శీతాకాల పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర ఎంపీల వైఖరిపై ఆమె మండిపడ్డారు.

షర్మిల స్పందిస్తూ, "రాష్ట్ర విభజన జరిగి 11 ఏళ్లు గడిచినా, విభజన హామీలు ఇప్పటికీ నెరవేరలేదు. పార్లమెంటులో మన ఎంపీలు బుద్ధిమంతుల్లా కూర్చుంటున్నారు. మోదీ మాట్లాడితే చప్పట్లు కొట్టడానికి పోటీ పడుతున్నారు. వారికి రాష్ట్ర ప్రయోజనాల కన్నా సొంత ప్రయోజనాలే ముఖ్యమయ్యాయి. పేరుకు వేర్వేరు పార్టీల ఎంపీలు అయినా, వారంతా బీజేపీకి రబ్బర్ స్టాంపుల్లా మారిపోయారు. బీజేపీ ప్రవేశపెట్టే బిల్లులకు గొర్రెల్లా తలలూపడం తప్ప వారికి ఏమీ చేతకావడం లేదు" అని విమర్శించారు.

విభజన హామీలను ప్రజలకు ఇచ్చిన చెక్కుతో పోల్చిన షర్మిల, "2014 నాటికే విభజన హామీల విలువ రూ. 5 లక్షల కోట్లు. ఆ చెక్కు మన చేతిలో ఉన్నా, దాన్ని ఎన్‌క్యాష్ చేసుకోలేని దుస్థితిలో ఉన్నాం. పోలవరం ఎత్తును 41 మీటర్లకే పరిమితం చేస్తున్నా, అమరావతికి కేంద్రం సాయం చేయలేదని పార్లమెంటరీ కమిటీ చెప్పినా, మన ఎంపీలు మౌనంగా ఉండి గుడ్డి గుర్రాలకు పళ్లు తోముతున్నారు" అని ఎద్దేవా చేశారు. "రాష్ట్రంలో 25 మంది లోక్‌సభ, 11 మంది రాజ్యసభ సభ్యులు ఉన్నారు... మీరు నిజంగా తెలుగు బిడ్డలే అయితే, మీలో ప్రవహించేది తెలుగువాడి రక్తమే అయితే, మీకు ఓట్లు వేసిన ప్రజల మీద కృతజ్ఞత ఉంటే, ఇప్పటికైనా విభజన హామీలపై నోరు విప్పండి. ప్రధాని మోదీ మోసాలను పార్లమెంటు వేదికగా నిలదీయండి" అని కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు.

## రూపాయి పతనం.. నిర్మలా సీతారామన్ కీలక వ్యాఖ్యలు

ఇప్పుడు ఆర్థికవ్యవస్థ పనితీరు మెరుగ్గా ఉందని వెల్లడించారు. ఆర్థిక వ్యవస్థ ప్రాథమిక అంశాలను క్రమబద్ధీకరించామన్నారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా రూపాయిపై చర్చ జరగాలని అభిప్రాయపడ్డారు. "రూపాయి విలువ తగ్గినప్పుడు.. మన ఎగుమతిదారులు దానిని సద్వినియోగం చేసుకుంటున్నారని నేను కచ్చితంగా చెప్పగలను. మన ఉత్పత్తులపై సుంకాల వేళ.. ఇదికాస్త సానుకూలమే. రూపాయి కదలికలతో పాటు ఆర్థిక వ్యవస్థ బలాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలి. కరెన్సీ హెచ్చుతగ్గులు ఆర్థిక వ్యవస్థ పనితీరును నిర్ణయించలేవు" అని అన్నారు. కుటుంబాల్లో పొదుపు తగ్గుతోందన్న ఆందోళనలను మంత్రి తోసిపుచ్చారు. పొదుపు, పెట్టుబడులు పెరుగుతున్నాయని వెల్లడించారు. సంప్రదాయ పొదుపు మార్గాల్లో మార్పులు వస్తుండటంతో అలా అనిపిస్తుందని, కానీ వాస్తవంగా పొదుపు తగ్గడం లేదన్నారు. పైగా ఆస్తులు పెరుగుతున్నాయని తెలిపారు. ఈ క్రమంలో బ్యాంకు రుణాలు ఉపకరిస్తున్నాయని చెప్పారు. కాగా.. భారత్–అమెరికా డీల్‌పై అనిశ్చితులు, విదేశీ పెట్టుబడులు తరలిపోవడం వంటి కారణాలతో కొన్ని రోజులుగా రూపాయి మారకం విలువ పతనమవుతోంది. వస్తువులకు చెల్లింపులు చేసేందుకు దిగుమతిదారులు భారీగా డాలర్లను కొనుగోలు చేస్తుండటం రూపాయి విలువపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతోంది.

## భారత్‌కు.. త్వరలో 40వేల ఇజ్రాయెల్ 'లైట్ మెషిన్ గన్స్'

**భారత్ బంధాలను వీటో చేసే అధికారం ఏ దేశానికీ లేదు: జైశంకర్**

కార్బైన్స్‌కు సంబంధించి 60శాతం ఆయుధాలను భారత్ ఫోర్జ్ నుంచి, మిగతా నలభై శాతం (1.70లక్షల ఆయుధాలను) అదానీ గ్రూపు అనుబంధ సంస్థ పీఎల్ఆర్ సిస్టమ్స్ సరఫరా చేయనుంది. ఇక ప్రపంచంలోనే తొలి కంప్యూటరైజ్డ్ రైఫిల్ సిస్టమ్ అర్బెల్ టెక్నాలజీని భారత్‌కు అందించేందుకు సంబంధిత ఏజెన్సీలతో చర్చలు జరుపుతున్నామని షుకి స్క్వార్ట్జ్ పేర్కొన్నారు. యుద్ధభూమిలో సైనికులు అత్యంత కచ్చితత్వంతో, చురుగ్గా వ్యవహరించేందుకు ఇదెంతో ఉపకరిస్తుందన్నారు. ఒప్పందం పూర్తికాగానే ఇజ్రాయెల్‌తోపాటు భారత్‌లోనూ వీటి తయారీ చేపడతామన్నారు.

**ఏమిటీ అర్బెల్ టెక్నాలజీ..?**

అర్బెల్ టెక్నాలజీలో అధునాతన సెన్సర్లు ఉంటాయి. రియల్ టైమ్ బాలిస్టిక్ కంప్యూటేషన్, లక్ష్య సముపార్జన సామర్థ్యం ద్వారా సైనికులు లక్ష్యాన్ని కచ్చితత్వంతో ఛేదించగలరు. దానిలో వాడే మైక్రో ఎలక్ట్రో మెకానికల్ సిస్టమ్ అల్గారిథం ద్వారా ఆయుధం సరిగా లక్ష్యాన్ని ఛేదించగలదా లేదా..? అని మిల్లీసెకన్లలో అంచనా వేస్తుంది. మొదటి షాట్ తర్వాత షూటర్ ట్రిగ్గర్‌పై వేలు అలాగే ఉంచితే.. షూటర్ ప్రవర్తనను విశ్లేషించి తదుపరి రౌండ్లను కూడా విడుదల చేస్తుంది.

## భారత్ బంధాలను వీటో చేసే అధికారం ఏ దేశానికీ లేదు: జైశంకం

సంతోషపెట్టడం కాదు అని వ్యాఖ్యానించారు. అమెరికాతో వాణిజ్య చర్చలు కొనసాగుతున్నాయన్నారు. త్వరలోనే ఓ ఒప్పందం కూడా జరుగుతుందన్నారు. భారత ప్రయోజనాలకు అనుగుణంగానే ఇది ఉంటుందని తెలిపారు. తమ ప్రభుత్వానికి కార్మికులు, రైతులు, మధ్యతరగతి ప్రజల ప్రయోజనాలే ముఖ్యమన్నారు.

**పాక్ ఆర్మీ నుంచే మనకు సమస్యలు**

ఇక, ఈ కార్యక్రమంలో పాకిస్థాన్, ఆ దేశ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్ గురించి ప్రశ్న ఎదురయ్యింది. దీనికి జైశంకర్ బదులిస్తూ.. పాక్ సైన్యంపై విమర్శలు గుప్పించారు. దాని నిజస్వరూపం మనకు తెలుసని.. దానివల్లే మన దేశానికి సమస్యలు వచ్చి పడుతున్నాయని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఆపరేషన్ సిందూర్ గురించి కూడా ఆయన మాట్లాడారు. ఈ క్రమంలో సరిహద్దుల్లో శాంతి కోసం భారత్– చైనా సంబంధాలు కీలకమన్నారు. ఇటీవల ఇరుదేశాల సంబంధాలు బలపడిన విషయాన్ని ప్రస్తావించారు. బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు స్వదేశంలో మరణశిక్ష పడిన సంగతి తెలిసిందే. హసీనా అప్పగింతపై ఆయన మాట్లాడుతూ.. భారత్‌లో ఉండటం ఆమె వ్యక్తిగత విషయమన్నారు.

## 9 నోట్ల దొంగతనానికి 14 కోట్లు రాజీనా? జగన్‌పై ఆనం ఫైర్

వెంటనే ఈ వ్యవహారాన్ని గుర్తించి చర్యలు తీసుకుందని తెలిపారు. ఐదేళ్ల పాలనలో జగన్ అధికారాన్ని అడ్డంపెట్టుకుని డ్రగ్స్, లిక్కర్, భూ మాఫియాలను పెంచి పోషించారని ఆనం ఆరోపించారు. దొంగ చేతికి అధికారం ఇస్తే ఏమవుతుందో జగన్ పాలనే నిదర్శనమని విమర్శించారు. ప్రజలను, రాష్ట్రాన్ని దోచుకుని చివరికి దేవుడిని కూడా వదల్లేదని, ఇప్పటికైనా జగన్ స్వామివారికి క్షమాపణ చెప్పాలని సూచించారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే దేవాలయాల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించారని, తిరుమలలో మాఫియా ప్రమేయాన్ని పూర్తిగా తొలగిస్తామని ఆనం రామనారాయణరెడ్డి స్పష్టం చేశారు.

## ఘనంగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 6)

ఆల్ ఇండియా బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు షేక్ అజీజ్ అధ్యక్షతన ఘనంగాడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు అజీజ్ మాట్లాడుతూ ఆనాడు భారత దేశంలో స్త్రీకి ఆస్తిలో సమానత్వం ఉండాలని హిందూ కోడ్ బిల్లును పార్లమెంట్లో ప్రవేశపెట్టగా ఆనాటి మనువాదులు బిల్లును తిరస్కరించడంతో అంబేద్కర్ కన్నీరు మున్నీరై తన న్యాయశాఖ మంత్రి పదవికి రాజీనామా చేసిన త్యాగశీలి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అజీజ్ కొనియాడారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆల్ ఇండియా బహుజన సమాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధరణికోట లక్ష్మీనారాయణ మాట్లాడుతూ భారతదేశంలో బడుగు బలహీన నిన్న జాతుల హక్కులను అడ్డుకునే ఆలోచనతో ఆనాడు పంజాబ్ వచ్చిన సైమన్ కమిషన్ ను గో బ్యాక్ సైమన్ కమిషన్ అన్నందుకు లాలా లజపతి రాయ్ కి పంజాబ్ కేసరి అని, మద్రాసు వచ్చినప్పుడు పేదల హక్కులను హరించే దుర్మార్గమైన ఆలోచనతో గో బ్యాక్ సైమన్ అంటూ తన గుండెను చూపించిన టంగుటూరి ప్రకాశం పంతులకు ఆంధ్ర కేసరి ఈ దేశ నాయకులు బిరుదులు ఇస్తుంటే, బడుగు బలహీన వర్గాలు నిమ్మనజాతులకు హక్కులు కల్పించాలన్న మంచి ఆలోచనతో ఆనాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, పెరియార్ రామస్వామి సైమన్ కమిషన్ ను ఆహ్వానించి రెండవ రౌండ్ టేబుల్ సమావేశంలో జేమ్స్ రామ్ సే మెక్ డోనాల్డ్ బ్రిటిష్ ప్రధానమంత్రిని ఒప్పించి ఈరోజు దళితులకు ఎస్సీ రిజర్వుడు స్థానాలు, భారతదేశంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు, ఈ దేశంలో ప్రతి ఒక్కరు జీవించే హక్కు, విద్యను పొందే హక్కు రాజ్యాంగంలో హక్కులు పొందిపరచిన మానవతావాది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆల్ ఇండియా బహుజన సమాజ్ ప్రకాశం జిల్లా ఇన్చార్జ్ డాక్టర్ తాతపూడి ప్రభుదాసు మాట్లాడుతూ గతంలో బహుజనులకు విద్యను అభ్యసించే హక్కు లేదని, బహుజనులుదారిలో నడవాలంటే మూతికి ముంత, ముడ్డికి తాటాకు కట్టి అవమానించే వారిని, ఇటువంటి అవమానాలను అనుభవించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నా జాతి ప్రజలు అనుభవించకూడదని రాజ్యాంగంలో హక్కును పొందుపరచడం జరిగిందన్నారు. మాజీ డిప్యూటీ కలెక్టర్ పి పేరయ్య మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చెప్పినట్లుగా సమీకరించు, బోధించు, పోరాడు ఈ మూడు విషయాలను ప్రతి బహుజనుడు మనసులో ఉంచుకొని అంబేద్కర్ మనకు ఇచ్చిన చైతన్య రథాన్ని వెనుకకు నెట్టకుండా తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి బహుజనుని మీద ఉందని ఆయన అన్నారు. ఓ పి డి ఆర్ చావల సుధాకర్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తూ రాజ్యాంగాన్ని పరిరక్షించుకుంటూ బహుజనులు రాజ్యాధికారం వైపు పయనించాలని సుధాకర్ అన్నారు. ఓపిడిఆర్ జిల్లా కార్యదర్శి ప్రసాద్ మాట్లాడుతూ బహుజనులు అంబేద్కర్ మనకు ఇచ్చిన ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని రాజ్యాధికారం చేపట్టినప్పుడే అంబేద్కర్ కు ఘనమైన నివాళి అని ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా బహుజన సమాజ్ పార్టీ జిల్లా కార్యదర్శి అయ్యప్ప, బీసీ సంఘ నాయకులు ఏల్చూరి శీను, తదితరులు పాల్గొన్నారు.

## పేదల కోసం సీఎంఆర్ఎఫ్ నగదు

### ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 6)

పేదలు ఆర్థిక సమస్యతో ఇబ్బంది బాధపడుతూ అనారోగ్య సమస్యల కారణంగా ప్రైవేట్ ఆసుపత్రిలో లక్ష రూపాయలు ఖర్చుపెట్టి వైద్యం చేయించుకున్న వారికి ప్రభుత్వం నుండి కొంత నగదును సీఎంఆర్ఎఫ్ రూపంలో అందించడం జరుగుతుందని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు అన్నారు. నగరంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులకు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా దామచర్ల మాట్లాడుతూ 84 మంది పేదలు ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం చేయించుకున్న వారికి 30% రాయితీ కల్పించి 85 లక్షల 63, 719 విలువగల చెక్కులను అందించడం జరిగిందని అన్నారు. ఇంకా రావలసినవారూ 128 మంది ఉన్నారని త్వరలోనే వారికి కూడా చెక్కుల అందిస్తామని తెలిపారు. ఒకటిన్నర సంవత్సర కాలంలో 710 మందికి 8 కోట్ల 70 లక్షల 66 వేల 25 రూపాయలు చెక్కులను అందించడం జరిగిందని ప్రభుత్వం పేదలకు మెరుగైన వైద్యం అందించాలని లక్ష్యంతోటే ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ రాచగర్ల వెంకట్రావు, నగర పార్టీ అధ్యక్షులు బండారు మదన్, ప్రధాన కార్యదర్శి బోడపాటి వెంకట్, ఎద్దు శశికాంత్ భూషణ్, గుర్రాల రాజ్ విమల్, బాబురావు నాయకులు పాల్గొన్నారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం



# ఆత్మహత్య చేసుకోబోతున్న వ్యక్తి ప్రాణాలు కాపాడిన ప్రకాశం పోలీసులు

**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, డిసెంబర్ 6)**

కనిగిరికి చెందిన 26'సంవత్సరాల గల ఒక వ్యక్తి కుటుంబ సమస్యల కారణంగా శనివారం ఉదయం సుమారు 9 గంటలకు ఆత్మహత్య చేసుకోవాలని ఉద్దేశంతో మార్కాపురం రైల్వే స్టేషన్ దగ్గరలో గల ఫ్లై ఓవర్ పై నుండి కిందకు దూకుటకు ప్రయత్నించగా ఆ మార్గంవైపు పోతున్న ఒక వ్యక్తి డయల్ 112 కు కాల్ చేశారు. వెంటనే అప్రమత్తమైన కంట్రోల్ రూమ్ సిబ్బంది తగిన సమాచారాన్ని సంబంధింత అధికారులకు తెలియపరిచారు. (తరువాయి 4లో...)

# అంబేద్కర్ ఆశయ సాధనకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంది

## రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 6)**




డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు, అట్టడుగు వర్గాల హక్కుల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి చెప్పారు. బాబా సాహెబ్ 69వ వర్ధంతి సందర్భంగా శనివారం ఒంగోలు నగరంలోని హెచ్.సి.ఎం సెంటర్లో ఉన్న ఆయన విగ్రహానికి మంత్రితో పాటు కలెక్టర్ , ఒంగోలు, సంతనూతలపాడు ఎమ్మెల్యేలు, నగర మేయర్ తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అంబేద్కర్ చూపిన మార్గంలోని బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. అంబేద్కర్ గొప్పతనాన్ని భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైనా ఉందన్నారు. కలెక్టర్ పి రాజాబాబు మాట్లాడుతూ

4

# ఆత్మే వచ్చి మ్యూటేషన్ ఫీజు కట్టిందా..?

- చనిపోయిన వ్యక్తి తిరిగి వచ్చి మ్యూటేషన్ ఫీజు కట్టినట్లు రికార్డులు
- రెవెన్యూ అధికారి మాయాజాలం
- ఎటువంటి పత్రాలు లేకుండా మ్యూటేషన్ మార్పు
- తెరవెనుక ఓ మహిళ, ఆర్ఐపై ఆరోపణలు
- సమగ్ర దర్యాప్తు చేపట్టి న్యాయం చేయాలంటున్న అసలైన కుటుంబ సభ్యులు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 6)**


FORM No.6
GOVERNMENT OF ANDHRA PRADESH
DEPARTMENT OF MUNICIPAL ADMINISTRATION
MEDICAL & HEALTH DEPARTMENT
DEATH CERTIFICATE
00GG 20793867
Certificate Id: 50035-D-13640
(Issued under Section 12/17 of the Registration of Births and Deaths Act 1969 and Rules 8/13 of the Andhra Pradesh Registration of Births and Deaths Rules 1999)
This is to certify that the following information has been taken from the original record of death which is in the register for(local area / local body) ONGOLE MUNICIPAL CORPORATION OF PRAKASAM DISTRICT OF STATE OF ANDHRA PRADESH

| | |
|---|---|
| Name | MIRIYALA GOVINDA RAO |
| Sex | MALE |
| Date of Death (DD/MM/YYYY) | 19/04/2015 ONE NINE ZERO FOUR TWO ZERO ONE FIVE |
| Place of Death | SAI NURSING HOME SB ROAD ONGOLE 523001 |
| Name of Mother | MIRIYALA NAGARATHAMMA |
| Name of the Father/Husband | MIRIYALA NARASIMHA RAO |
| Address of the Deceased at the time of Death | 39-2-26(35) GOPAL NAGAR 1STLINE ONGOLE |
| Permanent Address of the Deceased | 39-2-26(35) GOPAL NAGAR 1STLINE ONGOLE |
| Registration Number | 863 |
| Date of Registration (DD/MM/YYYY) | 25/04/2015 |
| Remarks | |
| Date Of Issue (DD/MM/YYYY) | 25/04/2015 |

Certified By


Ongole Municipal Corporation
PROPERTY MUTATION FEE RECEIPT

| | | | |
|---|---|---|---|
| Receipt No: | 12/2025-26/55204 | Receipt Date: | 05-12-2025 17:16:34 |
| Name: | MIRIYALA GOVINDA RAO | | |
| Address: | 39-8-19/5/5, Gopala Nagaram, Revenue Ward No 27, Ongole | | |
| Payment Details: | Description: | Property Tax Assessment Number: 1035024650 (20249-2025-OY) | |
| | Paid By: | MIRIYALA GOVINDA RAO | |

| Description Head of A/C | Amount (in Rupees) |
|---|---|
| MUTATION FEE | 200.00 |
| Total: | 200.00 |

Amount (in words): Rupees Two Hundred Only
Received Cash: 200.00
This is computer generated receipt. Signature is not neccessary.Except Online payment the receipt is subject to realisation of cheque.
Collected By : S V Narendra




ఒంగోలు నగరపాలక సంస్థలో వింత ఘటన.. 10 ఏళ్ల క్రితం మృతి చెందిన వ్యక్తి పేరుతో రశీదులు.. రెవిన్యూ అధికారి మాయాజాలం? దయ్యాలు వేదాలు వల్లిస్తాయన్నది పాత సామెత.. కానీ చనిపోయిన వారు తిరిగి వచ్చి ప్రభుత్వ పన్నులు కడతారని నిరూపించారు ఒంగోలు నగరపాలక సంస్థ అధికారులు. పదేళ్ల క్రితం మృతి చెందిన ఓ వ్యక్తి, స్వయంగా మున్సిపల్ ఆఫీసుకు వచ్చి రూ. 200 మ్యూటేషన్ ఫీజు కట్టినట్లు రికార్డులు సృష్టించడం ఇప్పుడు స్థానికంగా కలకలం రేపుతోంది.

**అసలేం జరిగిందంటే..** ఒంగోలు నగర పరిధిలో గోవిందరావు అనే వ్యక్తి పదేళ్ల క్రితమే మృతి చెందారు. అప్పటి నుండి ఆయన ఆస్తిని ఆయన కూతురు మనవలు అనుభవిస్తూ, దానికి సంబంధించిన పన్నులు కూడా చెల్లిస్తున్నారు. అయితే, ఇటీవల ఒక మహిళ తాను గోవిందరావు భార్యనంటూ తెరపైకి వచ్చింది. ఆమె కొందరిని తప్పుదోవ పట్టించి, అధికారులను ప్రసన్నం చేసుకుని ఏకంగా చనిపోయిన గోవిందరావు పేరు మీదే మళ్ళీ పన్ను మార్పిడి (మ్యూటేషన్) చేయించుకుంది.

**ఆధారాలు లేవు.. ఆదేశాలే ఉన్నాయి!** చనిపోయిన వ్యక్తి పేరు మీద రూ. 200 మ్యూటేషన్ ఫీజు ఎలా కట్టారని స్థానిక విలేకరులు ప్రశ్నించగా.. సదరు మహిళే వచ్చి కట్టిందని సిబ్బంది సమాధానం ఇచ్చారు. పోనీ ఆమె గోవిందరావు భార్య అని చెప్పడానికి ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ గానీ, మ్యారేజ్ సర్టిఫికెట్ గానీ, ఇతర ఏవైనా ఆధారాలు ఉన్నాయా అంటే అధికారుల వద్ద సమాధానం లేదు. కేవలం నోటి మాటతో, ఎటువంటి పత్రాలు లేకుండా మ్యూటేషన్ ఎలా మారుస్తారన్నది ప్రశ్నార్థకంగా మారింది.

**తెరవెనుక 'అవినీతి' అధికారి?** ఈ మొత్తం వ్యవహారం వెనుక ఓ రెవిన్యూ ఇన్స్పెక్టర్ (ఆర్.ఐ) హస్తం ఉన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. సదరు ఆర్.ఐ గతంలో ఏసీబీ ట్రాప్‌లో ఇరుక్కుని, 15 రోజుల క్రితం వరకు పోస్టింగ్ లేకుండా ఖాళీగా ఉన్నారు. బాధ్యతలు స్వీకరించిన వెంటనే, ఒక జిల్లా స్థాయి అధికారి మౌఖిక ఆదేశాలు, హైలెవల్ రికమండేషన్ల అడ్డం పెట్టుకుని ఈ తతంగం నడిపించినట్లు సమాచారం. ఆత్మలే వచ్చి మ్యూటేషన్ ఫీజులు కడుతున్నాయా అన్నట్లుగా ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ తీరు ఉందని స్థానికులు విస్తుపోతున్నారు. దీనిపై సమగ్ర దర్యాప్తు జరిపి న్యాయం చేయాలని గోవిందరావు అసలైన కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.

# పేదల వైద్యానికి కూటమి ప్రభుత్వం పెద్ద పీట

## - గ్రామగ్రామాలకు ప్రభుత్వ వైద్య సేవలు - ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



**(షణ్ముఖ వెలుగు, అద్దంకి, డిసెంబర్ 6)**

పేదల వైద్యానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. చిలకలూరిపేట లోని క్యాంప్ కార్యాలయంలో 43 మంది లబ్ధిదారులకు శనివారం నాడు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను మంత్రి గొట్టిపాటి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత సీఎంఆర్ఎఫ్ కింద కోట్లాది రూపాయిలతో పేదల జీవితాలకు అండగా నిలిచిందని అన్నారు. దీంతో సామాన్యులు కూడా నాణ్యమైన కార్పొరేట్ వైద్యాన్ని పొందగలుగుతున్నారని తెలిపారు. దీనితో పాటు కూటమి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో కూడా వైద్య సేవలను (తరువాయి 4లో...)

# ఫిర్యాదుల స్వీకరణకు త్వరలోనే "మహిళా కమిషన్ ఆన్‌లైన్ పోర్టల్"

- టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటుకు సన్నద్ధం
- 'పోష్' చట్టంపై ఐసీసీ కమిటీలకు అవగాహన సెమినార్లు
- అన్ని జిల్లాల కలెక్టర్లకు మహిళా కమిషన్ లేఖలు
- బాపట్ల పర్యటనలో రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్
- డాక్టర్ రాయపాటి శైలజ వెల్లడి
- శిశుగృహ, బాలసదన్, ఓహెచ్సీ సెంటర్ల సందర్శన




**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, డిసెంబర్ 6)**

మహిళల కోసం 4 అంకెలతో ప్రత్యేక హెల్ప్ లైన్ నెంబర్ తో పాటు ప్రత్యేక ఆన్లైన్ పోర్టల్ ద్వారా బాధితుల నుంచి ఫిర్యాదుల స్వీకరణను త్వరలోనే అందుబాటులోకి తెస్తామని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ వెల్లడించా రు. బాపట్ల జిల్లాకేంద్రంలోని బాలసదనం, శిశుగృహ, గురుకుల పాఠశాల, సఖి ఒన్ స్టాప్ సెంటర్ లను ఆమె శనివారం సందర్శించారు. తొలుతగా బాపట్ల సందర్శనకు వచ్చిన చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజను జిల్లా కలెక్టర్ డాక్టర్ వాసుదేవ వినోద్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి పలు అంశాలపై చర్చించారు. ఈక్రమంలో (తరువాయి 4లో...)

# ఎస్సీ, ఎస్టీ కేసుల విచారణ చేసి నేరస్తులకు శిక్షపడే విధంగా చర్యలు తీసుకోవాలి

## రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 6)**

జిల్లాలో ఎస్సీ, ఎస్టీ కేసుల విచారణ చేసి నేరస్తులకు శిక్షపడే విధంగా చర్యలు తీసు కోవాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం కలెక్టరేట్లోని గ్రీవెన్స్ హాల్ లో జరిగింది. ఈ సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ ఎస్టీ కేసులను సత్వరంగా పరిష్క రించే దిశగా అధికారు లు పనిచేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ కేసుల విషయంలో క్యాస్ట్ సర్టిఫికెట్లు లేని కారణం గా కేసులు విచారణ ఆలస్యం జరుగు తుందనిఅధికారులు చెబుతున్నారని ఆయన అన్నారు. ఎస్సీ ఎస్టీ కేసుల విషయంలో అవసరమైన కుల సర్టిఫికెట్లను రెవెన్యూ అధికారులు వెంటనే విచారించి మంజూరు చేయాలని ఆయన అధికారులకు చెప్పారు. రాష్ట్రంలో ఎస్టీ ఎస్టీ కాలనీలకు స్మశాన భూములు సర్వే చేసి నివేదిక ఇవ్వాలని ముఖ్య మంత్రి ఆదేశాలు ఇచ్చారని ఆయన చెప్పారు. జిల్లాలో ఎస్సీ ఎస్టీ కాలనీలకు స్మశాన భూములు ప్రభుత్వ భూములు ఉంటే పరిశీలించాలని, లేకపోతే ప్రైవేట్ భూములను భూసేకరణ ద్వారా చేపట్టాలని ఆయన రెవెన్యూ అధికారులు ఆదేశించారు. స్మశాన భూములకు వెళ్లడానికి అవసరమైన దారి నిర్మించడానికి జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా అనుసంధానం చేసి మంజూరు చేయాలని ఆయన అధికారులు చెప్పారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీలు నివసించే గ్రామాలలో సివిల్ రైట్స్ డేని తప్పనిసరిగా అధికారులు నిర్వహించాలని ఆయన చెప్పారు. సివిల్ రైట్స్ డే గురించి గ్రామాల్లో విస్తృత ప్రచారం కల్పించాలని ఆయన అధికారులను ఆయన ఆదేశించారు. జిల్లాలో ఎస్సీ ఎస్టీ కేసుల అత్యాచార కేసుల బాధితులకు మానిటరింగ్ అమౌంట్ నిధులు కావలసిన మేర ఉన్నాయని ఆయన చెప్పారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అత్యాచార కేసుల్లో బాధితులకు వెంటనే మానిటరింగ్ బెనిఫిట్ అందజేయాలని ఆయన అధికారులు ఆదేశించారు. జిల్లాలో గతంలో మంజూరు చేసి అసంపూర్తిగా నిలిచిపోయిన అంబేద్కర్ భవనాలను నిర్మించడానికి అవసరమైన






నిధులు మంజూరు చేస్తామని మంత్రి చెప్పారు. నిలిచిపోయిన అంబేద్కర్ భవనాల అంచనాలను తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. ఒంగోలు నగరంలో ఉన్న అంబేద్కర్ భవనాన్ని ఆధునికరించడానికి 75లక్షల రూపాయల నిధులు మంజూరు చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో ఎస్సీ ఎస్టీ ప్రజలకు గృహనిర్మాణశాఖ ద్వారా గృహాలు మంజూరు చేయడానికి అవసరమైన భూము లు పరిశీలించాలని ఆయన అధికారులను ఆదేశించారు. జిల్లాలో సాంఘిక సంక్షేమ గృహాలను అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. ప్రైవేటు భవనాల్లో కొనసాగుతున్న సంక్షేమ వసతి గృహాలకు శాశ్వత భవనాలను నిర్మించ డానికి రాబోయే రోజుల్లో చర్యలు తీసుకుంటామని మంత్రి చెప్పారు. జిల్లాలోని అన్ని సంక్షేమ వసతి గృహాలకు శానిటేషన్ సిబ్బందిని ప్రభుత్వం మంజూరు చేసిందని ఆయన చెప్పారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు మాట్లాడుతూ (తరువాయి 4లో...)

# ఎస్సీ, ఎస్టీ కేసుల విచారణ చేసి నేరస్తులకు శిక్షపడే విధంగా చర్యలు తీసుకోవాలి








అంబేద్కర్ భవన్ లో ఫంక్షన్ జరుపుకోవడానికి అవసర మైన ఫర్నిచర్ లేదని అంబేద్కర్ భవన్ ఆధునిక రించ డానికి నిధులు మంజూరు చేయాలని మంత్రిని కోరారు. ట్రంకు రోడ్ విస్తరణలో హెచ్‌సిఎం స్కూలు ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహాని తొలగించవలసిన అవసరం ఉన్నందున ఆ ప్రాంతంలో అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు. గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మంజూరు చేసిన మధ్యలో నిలిచి పోయిన అంబేద్కర్ భవనాల నిర్మాణాలను పూర్తి చేయాలని మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. గిద్దలూరు నియోజకవర్గంలో ఎస్సీ, ఎస్టీ కాలనీలకు స్మశాన భవనము లేవని మంజూరు చేయవల సిందిగా ఆయన కోరారు. గిద్దలూరు నియోజక వర్గంలోని సాంఘిక సంక్షేమ హాస్టళ్ల మరమ్మతులకు నిధులు మంజూరు చేయవల సిందిగా ఆయన కోరారు. ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జ్ గూడూరు ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎస్సీ, ఎస్టీ కాలనీల స్మశాన భూములు లేవని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. నియోజకవర్గంలో ఎస్సీ ఎస్టీ బీసీ హాస్టల్ ప్రైవేటు బిల్డింగుల్లో ఉన్నాయని వాటి స్థానంలో సొంత భవనాలను మంజూరు చేయడానికి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో పాల్గొన్న సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఎస్సీ, ఎస్టీ కాలనీలో స్మశాన భూములు లేవని మంజూరు చేయవలసిందిగా ఆయన మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. నియోజకవర్గంలో స్మశాన భూములు ఆక్రమణలకు గురవుతున్నాయని వాటిపై చర్య తీసుకోవల్సిందిగా ఆయన కోరారు. కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎస్.సి,ఎస్.టి కాలనీలకు స్మశాన భములు లేవని ప్రజలుచాలా ఇబ్బంది పడుతున్నారని ఆయన అన్నారు. నియోజకవర్గంలోని ప్రవేట్ అద్దె భవనాల్లో ఉన్న సంక్షేమవసతి గృహాలకు శాశ్వత భవనాలు నిర్మించడా నికి చర్యలు తీసుకోవా లని ఆయన మంత్రిని కోరారు. జిల్లా కలెక్టర్ పి రాజా బాబు మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ ఎస్టీ అత్యాచార కేసులను వేగవంతంగా పరిశీ లించడానికి చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎస్సీ.ఎస్టీ అత్యాచార కేసుల్లో బాధితులకు నష్ట పరిహాన్ని చెల్లించ డానికి తీసుకుంటా మని ఆయన చెప్పారు. జిల్లాలో ఎస్.సి,ఎస్.టి కాలనీ లో స్మశాన భూములు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటా మని ఆయన చెప్పారు. జిల్లాలోని ఎస్సీ,ఎస్టీ కాలనీలలో సిమెంట్ రోడ్లు, సిమెంట్ డ్రైన్స్ మంజూరు చేయడానికి చర్యలు తీసుకుంటా మని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో ఎస్.సి, ఎస్.టి. వర్గాలకు చెందిన ఆనాధికార సభ్యులు వై. వెంకటేశ్వర్లు, పి మనీందర్ దేవ్, ఎం గురవయ్య, పి సునీత, కె అన్నోజి రావు, స్వచ్ఛంద సేవా సంస్థలు ప్రతినిధి షేక్ మొహమ్మద్ ఖాసిం, జిల్లా రెవెన్యూ అధికారి బి సిహెచ్ ఓబులేసు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి లక్ష్మ నాయక్, జిల్లా పంచాయతీఅధికారి ఎం.వెంకటేశ్వరరావు, జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళను గౌరవిద్దాం హింసను వ్యతిరేకిద్దాం



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, డిసెంబర్ 6)
మహిళలు, బాలికలపై హింసను అడ్డుకట్ట వేయాలని కనిగిరి మున్సిపల్ ఛైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, డిఆర్‌డిఎ, వెలుగు ఎపిఎం అశోక్ అన్నారు. అంతర్జాతీయ మహిళలపై హింస వ్యతిరేక దినోత్సవ పక్షోత్సవాలు సందర్భంగా శనివారం పట్టణంలో డిఆర్‌డి ఏ వెలుగు, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలు, బాలికల పై హింసకు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు. మహిళల పై హింసకు నో చెప్పండి, మహిళల భద్రతే సమాజ అభివృద్ధి, హింస లేని సమాజం మనందరి బాధ్యత, మహిళను గౌరవిద్దాం హింసను వ్యతిరేకిద్దాం అనే నినాదాలతో వెలుగు కార్యాలయం నుండి పామూరు బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో అందరూ భాగస్వాములై మంచి మార్పు కోసం మహిళలు బాలికలపై జరిగే హింసకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ నడుం బిగించాలన్నారు. ఈ సందర్భంగా పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు మాట్లాడుతూ ఎవరు లైంగిక వేధింపులకు గురైనా సమస్యను అర్థం చేసుకోవడం, వారిపట్ల సానుభూతి చూపడం, కనీస మద్దతు తెలియచేయడం నాగరికులుగా మన కనీస బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమం లో మండల సమాఖ్య అధ్యక్షురాలు నాగలక్ష్మి, వెలుగు సిసిలు ఎస్‌కెఎం బాషా, కెవి రమణయ్య, సుబ్రమణ్యం, వజ్రమ్మ, కనిగిరి మండల విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్లు, మహిళలు, గుడ్ హెల్ప్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని కాపాడుకుంటూ వ్యర్థాల నుంచి కంపోస్ట్ తయారీ





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 6)
స్థానిక మంగమూరు రోడ్డులోని ఎస్ఎస్ఎన్ కళాశాల వాలంటీర్లు జాతీయ సేవా పథకంలో భాగంగా 2వ రోజు కొత్తపట్నం మండలం సంకు వారి కుంట, టంగుటూరు మండలం సూరారెడ్డిపాలెంలో ఎన్ ఎస్ ఎస్ యూనిట్ 1, యూనిట్ 2 వాలంటీర్లు తడి చెత్త, పొడి చెత్త, అవగాహన ర్యాలీ నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ వై. సత్యనారాయణ తెలిపారు. ఆయన మాట్లాడుతూ తడి చెత్తను పొడి చెత్తను వేరు చేయడం స్వచ్ఛభారత్ లక్ష్యం అని పర్యావరణాన్ని కాపాడుకుంటూ వ్యర్థాల నుండి కంపోస్ట్ తయారీ పునర్వినియోగానికి ఉపయోగపడుతుందని దీని ద్వారా పరిశుభ్రమైన పర్యావరణాన్ని నిర్మించుకోవచ్చు అని తెలియజేశారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంకువారికుంట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చోడా నాగేశ్వరరావు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను మనమందరం కొనసాగించాలని ప్రతి ఒక్కరు చదివి భావి భారత పౌరులుగా నిలవాలని దేశానికి సమాజానికి ఒక ఉపయోగపడే విధంగా ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామాల్లోని ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది సాయి ప్రశాంత్, శేషమ్మ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి టి రాజేంద్ర బాబు, పి నీలిమ, బి శ్యామల, పి రవితేజ, వైస్ ప్రిన్సిపాల్ టి రాజశేఖర్‌రెడ్డి, అధ్యాపకులు, నవీన్, చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

## అర్జున్ రావుకు నియామక పత్రం అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, డిసెంబర్ 6)
చాకిరాల సింగల్ విండో ఛైర్మన్‌గా అర్జున్‌రావు నియమితులయ్యారు. శనివారం నియామక పత్రాన్ని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి నివాసంలో ఆయన చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

## ఫిర్యాదుల స్వీకరణకు త్వరలోనే "మహిళా కమిషన్ ఆన్‌లైన్ పోర్టల్"



పోష్(ప్రివెన్షన్ ఆఫ్ సెక్సువల్ హారాస్మెంట్) చట్టం పై ఐసీసీ (అంతర్గత ఫిర్యాదుల కమిటీలు)కు అవగాహన చేయాలని డాక్టర్ రాయపాటి శైలజ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. పని ప్రదేశాల్లో మహిళలెదు ర్కొనే వేధింపులపై ఐసీసీ కమిటీలకు సరైన అవగాహన ఉండటంలేదన్నారు. త్వరలోనే పోష్ చట్టం పై అవహాన సెమినార్లు నిర్వహించాలని ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లకు మహిళా కమిషన్ తరపున లేఖలు పంపుతామని చెప్పా రు. బాపట్ల జిల్లాలో మహిళల కు సంబంధించిన ఫిర్యాదులు, పరిష్కారాలపై ప్రత్యేక దృష్టితో ముందుకెళ్తున్నామని, ఇందుకు కేంద్రం రూపొందించిన యాప్‌ను వినియోగిస్తున్నట్లు కలెక్టర్ వాసుదేవ వినోద్ మహిళా కమిషన్ చైర్ పర్సన్ దృష్టికి తెచ్చారు.





**గురుకుల విద్యార్థినులతో కలిసి భోజనం చేసిన 'రాయపాటి శైలజ'** శిశుగృహ, బాలసదన్ లో ఉన్న చిన్నారులతో మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ ముచ్చటించి మమేకం అయ్యారు. అనంత రం డాక్టర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలను సందర్శించారు. అక్కడ విద్యార్థినులతో కలిసి డైనింగ్ హాలులో భోజనం చేశారు.

**తల్లిదండ్రుల అనుమతి లేనిదే బయటకు పంపొద్దు..** ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ మీడియాతో మాట్లాడుతూ ఉద్యోగం చేసే ప్రదేశంలో మహిళా ఉద్యోగులు లైంగిక వేధింపులకు గురవుతున్నట్లు కమిషన్‌కు ఫిర్యాదులు వస్తున్నాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ వాసుదేవ వినోద్ కుమార్ దృష్టికి తీసుకెళ్ళామని తెలిపారు. జిల్లాలో మహిళలు, బాలికలు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కు సూచించినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఈ తరహా కేసులు వారానికి ఒక కేసు వస్తుందని చెప్పారు. విద్యార్థినులకు బ్యాడ్ టచ్, గుడ్ టచ్ లపై అవగాహన కల్పించడం, అనుమానస్పద వ్యక్తుల ప్రవర్తనలపై అప్రమత్తం చేయడానికి కౌన్సిలింగ్ చేయిస్తామన్నారు. విద్యార్థినులు చిన్న వయసులో తెలిసి, తెలియక అట్రాక్షన్ కు గురయ్యి మోసపోతున్నారని తెలిపారు. తల్లిదండ్రుల అనుమతి లేనిదే గురుకులాల్లో విద్యార్థినులను బయటకు పంపరాదన్నారు. నైట్ సెక్యూరిటీతో పాటు సీసీ కెమెరాల పర్యవేక్షణ ఉండాల న్నారు. సఖి ఒన్ స్టాప్ లో 24 గంటలూ మహిళలు, బాలికలకు సేవలు అందుబాటులో ఉంటాయని మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ వివరించారు. పర్యటనలో భాగంగా ఆమెను కలవడానికి వచ్చిన ఓ స్థానిక మహిళతో మాట్లాడి.. ఆమె సమస్యపై అప్పటికప్పుడు బాపట్ల టౌన్ ఎస్ఐను పిలిపించి చర్యలకు ఆదేశించారు. ఆమె వెంట ఆర్డీవో గ్లోరియా, తహసీల్దారు సలీమా, ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ రాధామాధవి, సోషల్ వెల్ఫేర్ డీడీ రాజడెబరో, తదితరులు పర్యటనలో ఉన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంది





సమసమాజ స్థాపన కోసం అవిశ్రాంతంగా కృషిచేసిన గొప్ప వ్యక్తి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని కొనియాడారు. ఈ దిశగా ప్రపంచానికే ఆదర్శవంతమైన రాజ్యాంగాన్ని మన దేశానికి అంబేద్కర్ ఇచ్చారని, ఆయన స్ఫూర్తితో ప్రభుత్వ యంత్రాంగం పనిచేస్తుందని చెప్పారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్ మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం అంబేద్కర్ అలుపెరగని పోరాటం చేశారని కొనియాడారు. ప్రపంచం మొత్తం మేధావిగా కొనియాడుతున్న ఆయన ఆలోచనలను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ప్రతి ఒక్కరి పైనా ఉందన్నారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు మాట్లాడుతూ ప్రస్తుత విగ్రహం పాతదైనందున ట్రంక్ రోడ్డు విస్తరణ అనంతరం ఈ ప్రాంతంలోనూ, అంబేద్కర్ భవనం వద్ద కూడా కాంస్య విగ్రహాలను పెట్టేలా చర్యలు తీసుకుంటామన్నారు. మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ కేవలం వెనకబడిన వర్గాలకు మాత్రమే కాకుండా దేశం మొత్తానికీ అంబేద్కర్ నాయకుడని అన్నారు. అపార ప్రతిభతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన గొప్ప మేధావి అని ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ బి చిన ఓబులేసు, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మానాయక్, ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అర్జున్ నాయక్, ఆర్డీవో లక్ష్మీ ప్రసన్న, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, ఇతర అధికారులు, ఒంగోలు మార్కెట్ యార్డ్ చైర్మన్ ఆర్ వెంకట్రావు, దళిత సంఘాల నాయకులు నీలం నాగేంద్ర, బిల్లా చెన్నయ్య, బిల్లా వసంతరావు, చప్పిడి వెంగళరావు, తదితరులు పాల్గొన్నారు.



## ఆత్మహత్య చేసుకోబోతున్న వ్యక్తి ప్రాణాలు కాపాడిన ప్రకాశం పోలీసులు

వెంటనే సంబంధించిన మార్కాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ పి సుబ్బారావు, మార్కాపురం రూరల్ ఎస్ఐ అంకమ్మరావు తన సిబ్బందితో వ్యక్తి ఉన్న ఫ్లై ఓవర్ వద్దకు చేరుకొని అతని ప్రాణాలను కాపాడడం జరిగింది. ఆ తర్వాత అతనికి కౌన్సిలింగ్ నిర్వహించి, మానసికంగా ధైర్యం చెప్పి కుటుంబ సభ్యులకు అప్పగించారు. వెంటనే స్పందించి సదరు వ్యక్తి యొక్క ప్రాణాలను చాకచక్యంతో కాపాడిన పోలీసులకు అతని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. విధి నిర్వహణలో మంచి పనితీరు కనబర్చిన మార్కాపురం సిఐ సుబ్బారావు, మార్కాపురం రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ అంకమ్మరావు, వారి సిబ్బందిని జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు అభినందించారు.

## పేదల వైద్యానికి కూటమి ప్రభుత్వం పెద్ద పీట





మరింత విస్తృతం చేస్తోందని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో పాటు మారుమూల చిన్న గ్రామాలలోనూ సబ్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. అన్ని వ్యవస్థలతో పాటు వైద్య వ్యవస్థనూ గత వైసీపీ పాలకులు భ్రష్టు పట్టించారని ఈ సందర్భంగా మంత్రి విమర్శించారు.

**మంత్రికి పుష్పగుచ్చాలు ఇచ్చిన విద్యార్థినులు..**
అద్దంకి నియోజకవర్గంలోని ఉన్నత పాఠశాల, ఇంటర్ విద్యార్థులకు వేలాది సైకిళ్లను దాతల సహాయంతో ఉచితంగా అందిస్తున్న మంత్రి గొట్టిపాటికి విద్యార్థుల సర్ ప్రైజ్ ఇచ్చారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు శనివారం పంపిణీ చేసి నియోజకవర్గంలో పలు పరామర్శలకు వెళ్తున్న సమయంలో మంత్రి వాహనాన్ని మార్గ మధ్యంలో విద్యార్థులు నిలిపి... కొందరు విద్యార్థినిలు మంత్రికి పుష్పాలను అందించి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. దూరాభారంతో పాటు సరైన రవాణా సౌకర్యాలు లేకపోవడంతో కొన్ని సార్లు తరగతులకు గైర్హాజరవుతున్నామని, సైకిళ్లు అందుబాటులోకి రావడంతో తమ హాజరు శాతంతో పాటు మార్కులు కూడా మెరుగయ్యాయని మంత్రి గొట్టిపాటికి వివరించారు. దీనితో మంత్రి గొట్టిపాటి కూడా సదరు విద్యార్థులను అభినందించారు. కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు వెళ్లాలని వారిని ఆశీర్వదించారు.

# జిల్లాలో ఘనంగా 63వ హోంగార్డుల వ్యవస్థాపక దినోత్సవం

పోలీసు శాఖలో హోంగార్డుల సేవలు మరువలేనివి
శాంతి భద్రతల పరిరక్షణ, నేరనియంత్రణ, విపత్తుల నిర్వహణ, అత్యవసర పరిస్థితులలో
హోంగార్డు సహకారం ప్రశంసనీయం
నీతి, నిబద్ధతతో సేవ చేస్తూ పోలీస్ వ్యవస్థ ప్రతిష్టను మరింత పెంచాలి
హోంగార్డ్ సిబ్బందికి అన్ని విధాల అండగా ఉంటాం
హోంగార్డ్స్ అందరికీ ప్రత్యేక శుభాకాంక్షలు
జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు హోమ్ గార్డ్స్ స్పోర్ట్స్ మీట్ లో విజేతలను అభినందించి, బహుమతులు ప్రధానం చేసిన జిల్లా ఎస్పీ












**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 6)**

63వ హోంగార్డు వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా శనివారం ఒంగోలులోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన కవాతుకు ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ముఖ్య అతిథిగా హాజరై గౌరవ వందనం స్వీకరించినారు. ఈ కార్యక్రమంలో ముందుగా జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై నుండి పెరేడ్ గ్రౌండ్ లోని హోం గార్డ్స్ ప్లటూన్స్ ను పరిశీలించారు. తదుపరి పరేడ్ కమాండర్ ఎస్పీ యొక్క అనుమతితో కవాతును ప్రారంభించారు. అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 1963లో హోంగార్డ్ వ్యవస్థ ఆవిర్భవించినదని, హోంగార్డుల సేవలు, ప్రాధాన్యతను గుర్తు చేసుకుంటూ ప్రతి ఏటా డిసెంబరు 6న హోంగార్డు రైజింగ్ డే నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ప్రారంభంలో రోజుకి 2 రూపాయల గౌరవ వేతనం మాత్రమే ఉండగా, ప్రస్తుతం హోంగార్డులు రోజుకు 710 రూపాయలు పొందుతున్నారని, ఇతర విభాగాల్లో డిప్యూటేషన్‌పై పనిచేస్తున్న వారికి 735 రూపాయలు నిర్ణయించారని చెప్పారు. పోలీసులతో సమానంగా పనిచేస్తూ ప్రజల దృష్టిలో హోంగార్డులు కూడా పోలీస్ శాఖలో కీలక పాత్ర పోషించటంలో చెప్పటంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. ప్రకాశం జిల్లాలో మొత్తం 696 హోంగార్డులు (వీరిలో 83 మంది మహిళాలు) విధులు నిర్వహిస్తున్నారని, హోంగార్డు పోలీసు శాఖలో అంతర్భాగమని, శాంతిభద్రతల పరిరక్షణలో, బందోబస్తు, నేర నియంత్రణ, టెక్నికల్ విభాగాలలో, ట్రాఫిక్ నియంత్రణ, డయల్ -112, మహిళా పోలీస్ స్టేషన్ లలో, విపత్తుల నిర్వహణలో పోలీసులతో సమానంగా హోంగార్డులు చేస్తున్న సేవలు అందిస్తున్నారని కొనియాడారు. మొంథా తుఫాన్ సమయంలో ఎటువంటి ప్రాణ నష్టం, ట్రాఫిక్ అంతరాయం జరగకుండా ఇతర శాఖల అధికారులతో హోంగార్డులు, పోలీసులు కీలక పాత్ర పోషించారన్నారు. జిల్లాలోని హోంగార్డుల సంక్షేమ కోసం వివిధ పథకాలు అమలు చేస్తున్నామని వాటిలో భాగంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో మొదటిసారిగా కోపరేటివ్ సొసైటీ ఏర్పాటు చేసి, లక్ష రూపాయాలు రుణం ఇవ్వటం జరిగిందన్నారు. ప్రతి నెల 50 రూపాయలు వసూలు చేసి 20 రాష్ట్ర నిధికి, 30 జిల్లా హోంగార్డ్ సంక్షేమ నిధికి జమ చేస్తున్నారు. అవసరాన్ని బట్టి హోంగార్డులకు రూ.5,000ల వరకు సాయం మంజూరు చేస్తారు. డిజిటల్ గుర్తింపు కార్డు, సబ్సిడీ తో వస్తుసరుకులు పొందుటకు పోలీస్ క్యాంటిన్ కార్డ్, మహిళా హోంగార్డులకు మూడు నెలలు వేతనంతో కూడిన ప్రసూతి సెలవలు, నెలకు రెండు రోజులు జీతంతో కూడిన సెలవులు, హోంగార్డ్ ల కుమారై పెళ్ళికి, మెడికల్ సహాయార్థం రూ.5000 ఇవ్వటం జరుగుతుందని, విధి నిర్వహణలో మరణించిన హోంగార్డ్స్ కుటుంబాలకు 5 లక్షల రూపాయలు ప్రభుత్వం ఆర్థిక సహాయంగా మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఎవరైన సర్వీసులో మరణించిన లేదా ఉద్యోగ విరమణ అయ్యే హోమ్ గార్డుకి జిల్లా హోంగార్డ్స్ యూనిట్ మొత్తం నుండి ఒకరోజు వేతనము వారికి అందిస్తున్నామని తెలిపారు. పోలీస్ శాఖలు హోంగార్డులు పలు రకాల విధులు చక్కగా నిర్వర్తిస్తున్నారని, చాలా మంది ప్రతిభావంతులు ఉన్నారని, హోం గార్డ్ లకు పోలీస్ కానిస్టేబుల్ (సివిల్) రిక్రూట్ మెంటు 15% కోటా, ఏపీఎస్పీలో 25% కోటా మరియు వయోపరిమితి 35 సంవత్సరాలకు పెంచి ఉన్నట్లు తెలిపారు. అదే విధంగా ఇటీవల జరిగిన పోలీస్ కానిస్టేబుల్ నియామకాలలో హోమ్ గార్డ్స్ 9 మంది కానిస్టేబుల్స్ గా సెలెక్ట్ అవ్వటం జరిగింది. అనంతరం హోంగార్డ్సు సమస్యలు పరిష్కరించేందుకు గ్రీవెన్స్ డే నిర్వహించి వాటిపై తగు చర్యలు తీసుకొని సత్వరం పరిష్కరిస్తానని భరోసా కల్పించారు. సమాజసేవలో పోలీసులతోపాటు హోంగార్డులు నీతి, నిజాయితీ, అంకితభావంతో అహర్నిశలు పనిచేస్తున్నారని,ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో మెరుగ్గా పనిచేస్తూ హోంగార్డ్ వ్యవస్థకు మరియు పోలీస్ శాఖకు ఇంకా మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. జిల్లా పోలీస్ శాఖలో ఉత్తమ సేవలు అందించి మరణించిన హోంగార్డ్ మారుతికుమార్‌రెడ్డి సతీమణి తేజశ్వనికి హోంగార్డ్స్ యొక్క ఒక రోజు వేతనం చెక్కు రూ.4,78,540, ఉద్యోగ విరమణ పొందిన జానకి రామయ్యకు హోంగార్డ్స్ యొక్క ఒక రోజు వేతనం చెక్కు రూ.4,80,670ను అందజేశారు. మొంథా తుఫాన్ సమయంలో సమర్ధవంతంగా విధులు విర్వహించిన హోమ్ గార్డ్స్ ను ప్రత్యేకంగా అభినందించి, ప్రశంస పత్రాలను జిల్లా ఎస్పీ అందజేశారు. హోమ్ గార్డ్స్‌కు స్పోర్ట్స్ మీట్‌ను కూడా నిర్వహించామని, వ్యక్తిగత, జట్టు విభాగాల్లో షాట్ ఫుట్, లాంగ్ జంప్, 100 మీటర్స్, వాలీబాల్, టగ్ ఆఫ్ వార్ మొదలైన ఆటలు నిర్వహించడం జరిగింది. అనంతరం పురుషులు, మహిళలు మొదటి, ద్వితయ, తృతీయ స్థానాలలో నిలిచిన హోమ్ గార్డ్స్‌ను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి, బహుమతులను ప్రధానం చేస్తారన్నారు. అనంతరం ఎస్పీ పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నుండి ఆర్.టి.సి బస్టాండ్ వరకు సాగే హోంగార్డు వ్యవస్థాపక దినోత్సవ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్బి డిఎస్పీ చిరంజీవి, ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీ రమణ కుమార్, ఎఆర్ డిఎస్పి కె శ్రీనివాసరావు, సీఐలు శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, నాగరాజు, శ్రీనివాసరావు, శ్రీకాంత్ బాబు, సుధాకర్, పాండు రంగారావు, ఆర్ఐ రమణరెడ్డి, ఎస్ఐలు, సిబ్బంది, హోమ్ గార్డ్స్ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## సౌత్ జోన్ వాలీబాల్ కు ఉలవపాడు డిగ్రీ కాలేజ్ విద్యార్థి ఎంపిక



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, డిసెంబర్ 6)**

సౌత్ జోన్ వాలీబాల్ పోటీలకు ఉలవపాడు జి.వి.యస్.ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన కొమారి గణేష్ (బి.ఏ, ప్రథమ సంవత్సరం విద్యార్థి) ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.ఎల్. సుధారాణి, కళాశాల పి.డి కే ప్రదీప్ తెలియజేశారు. ఈ నెల 5, 6 తేదీలలో కె.ఆర్.కె ప్రభుత్వ డిగ్రీ కళాశాల అద్దంకి నందు జరిగిన ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయ పరిధిలోని అంతర కళాశాల వాలీబాల్ పోటీలో చూపిన ప్రతిభ ఆధారంగా ఎంపిక చేశారు. ఈ నెల 10 నుండి 14 వరకు జె.యన్.టి.యూ కాకినాడలో జరిగే జాతీయ స్థాయి సౌత్ జోన్ అంతర విశ్వవిద్యాలయాల వాలీబాల్ పోటీలలో ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం వాలీబాల్ టీమ్ కి గణేష్ ప్రాతినిధ్యం వహిస్తాడు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జివెల్ సుధారాణి, పిడి ప్రదీప్, అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థులు కొమరి గణేష్‌కు అభినందనలు తెలియజేశారు.

## ప్రపంచానికే ఆదర్శం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్

బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పిస్తున్న తహసిల్దార్ కృష్ణమోహన్, డాక్టర్ శ్రీనివాసరావు



**(షణ్ముఖ వెలుగు, త్రిపురాంతకం, డిసెంబర్ 6)**

మండల కేంద్రమైన త్రిపురాంతకములో స్థానిక అంబేద్కర్ కళాప్రాంగణంలో శనివారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి తహసీల్దార్ కృష్ణ మోహన్, డాక్టర్ యం శ్రీనివాసరావు, అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, రూపశిల్పి, ప్రపంచ మేధావి, సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం విలువలకు జీవితాంతం పోరాడిన మహానుభావుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తప్పెట్ల జ్ఞానయ్య, యోగిబాబు, బొందలపాటి చిన్న వెంకటస్వామి, యోహాను, సతీష్, కొండ్రు పిచ్చయ్య, నాసరయ్య, అచ్చయ్య, నీలం ఇసాక్, కె అచ్యుత్‌రావు, పాడిబండ్ల సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

## ఉలవపాడులో అంబేడ్కర్ వర్ధంతి




**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, డిసెంబర్ 6)**

భారత స్వతంత్ర సమరయోధుడు భారత రాజ్యాంగ నిర్మాత దళిత, బడుగు బలహీనవర్గాలు అగ్రవర్ణాల పేదలు, స్త్రీ హక్కు యొక్క వికాసానికి పాటుబడిన మహానేత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి శనివారం మండలం కేంద్రమైన ఉలవపాడు నందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి నాయకులు కార్యకర్తలు పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నన్నం పోతురాజు, పార్టీ రాష్ట్ర నాయకులు కోటు కోటిలింగం, వెలిచెర్ల ధనకోటి, జిల్లా నాయకులు అమ్మనబ్రోలు బ్రహ్మయ్య, జమ్మూ మాధవ, కోటు కోటయ్య, వెలిచెర్ల చంద్రశేఖర్, కట్టా శ్రీనివాసులు, పీత రామకృష్ణ, వాయల తిరుపతి (మోహన్‌బాబు ఎంపీపీ ప్రతినిధి) నియోజకవర్గ నాయకులు పాలవల్లి అమర్నాథ్‌రెడ్డి, మద్దసాని నవీన్ యాదవ్, చేవూరి శ్రీనివాసమూర్తి (జెడ్పిటిసి ప్రతినిధి), మండల నాయకులు షేక్ అహ్మద్ బాషా, అమ్మనబ్రోలు వెంగలళరావు, అంచుపోగు సురేష్, రాయపాటి శివ బాల బ్రహ్మయ్య, సయ్యద్ దస్తగిరి, సాహెబ్, జంపని అనురాధ, సయ్యద్ సుల్తాన్, రాపూరి జాలయ్య, మానం సుబ్బారావు, ఆవుల జయరాం (మాజీ సర్పంచ్), లేళ్ళపల్లి చంద్రశేఖర్ (చాగొల్లుసర్పంచ్ ప్రతినిధి), ఆవుల చిన్న సోమయ్య, కొత్తా ప్రభాకర్‌రెడ్డి (పంచాయతీ వైస్ సర్పంచ్ ప్రతినిధి) చింతం నిశాంత్‌రెడ్డి, రావినూతల రత్నం, ప్రళయకావేరి రాంబాబు, దగ్గుమాటి సీతారాంరెడ్డి, దాసరి రాము, తాటితోటి ప్రకాశం, సన్నిబోయిన సుధాకర్, యర్రజోన్న మాధవ, సయ్యద్ సాహుల్, ఎద్దు విష్ణు, అమ్మనబోలు వెంకటేశ్వర్లు, నాళం లక్ష్మీనారాయణ, జువ్వుగుంట దాసు, షేక్ రహీం, మదన్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, శ్రేయోభిలాషులు పాల్గొని జయప్రదం చేసారు.

## వెలిగండ్లలో అంబేడ్కర్ వర్ధంతి

**(షణ్ముఖ వెలుగు, వెలిగండ్ల, డిసెంబర్ 6)**



ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సూచనల మేరకు భారత రాజ్యాంగ సృష్టికర్త, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి , అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వెలిగండ్లలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళిలు అర్పించిన మండల పార్టీ అధ్యక్షులు కేలం ఇంద్ర భుపాల్‌రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మండల పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ సలోమన్ రాజు, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు అక్కి శ్రీనివాసులురెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కారంపూడి వెంకటేశ్వర్లు, రాజకుమార్, ఐటీడీపి నాయకులు దేవా, మోటుపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు ముక్కు కోటిరెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షులు పిన్నిక బాల కోటయ్య, మండల నాయకులు బత్తుల తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచ్ సోము చౌడారెడ్డి, రావూరి వెంకటరెడ్డి, వెలిగండ్ల పార్టీ అధ్యక్షులు కే కృష్ణారావు, యూత్ నాయకులు అనిశెట్టి సుబ్బారావు, పండు, పంతగాని నారాయణ, నాగిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ సుంకరి కృష్టయ్య, పార్టీ అధ్యక్షులు సుంకరి హజరాత్, మోటుపల్లి టీడీపీ నాయకులు గుంటక పరమేశ్వర్‌రెడ్డి, నాగార్జునరెడ్డి ఇంకా నాయకులు జేపీ రాజు, పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పట్టణంలో విస్తృతంగా వాహనాల తనిఖీ వాహనాలకు సంబంధించిన రికార్డును వెంట ఉంచుకోవాలి

### వాహనాల తనిఖీలో అర్బన్ ఎస్ఐ సత్యనారాయణ

**(షణ్ముఖ వెలుగు, బద్వేల్, డిసెంబర్ 6)**

బద్వేల్ పట్టణంలో శనివారం సాయంత్రం పలు ప్రధాన రహదారులలో విస్తృతంగా వాహనాల తనిఖీ అర్బన్ ఎస్ఐ మాడిశెట్టి సత్యనారాయణ నిర్వహించారు, పలు ప్రధాన రహదారులలో దాదాపు 50 వాహనాలను తనిఖీ చేశారు, వాటిలో రికార్డులు సరిలేని 10 వాహనాలకు ఎస్ఐ సత్యనారాయణ జరిమాన విధించినట్లు వారు తెలిపారు,, నెంబర్ ప్లేట్లు లేని కొన్ని వాహనాలకు చేసేస్ నెంబర్ ని బట్టి జరిమానా విధించారు, ఈ సందర్భంగా ఎస్సై సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి వాహనదారులు తమ వాహనాలకు సంబంధించిన నెంబర్ ప్లేట్లు మరియు వాహనాల రికార్డును ఎప్పటికప్పుడు సరి చూసుకుంటూ ఉండాలన్నారు, వాహన దారులు ప్రతి ఒక్కరు హెల్మెట్ సీట్ బెల్ట్ ధరించి వాహనాలు నడపాలన్నారు, ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని తెలియజేశారు,మద్యం సేవించి మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడపకూడదని సూచించారు, ఓవర్ స్పీడ్ వల్ల అనేక ప్రమాదాలకు దారి తీస్తుందన్నారు, ప్రతి వాహనదారుడు నిదానంగా వాహనాలు తోలడం సురక్షితంగా గమ్యం చేరుకోవచ్చు అన్నారు, అతివేగం ప్రాణాలకే ప్రమాదమని వాహనదారులకు తెలియజేశారు,ఆటో వారు తోపుడు బండి వ్యాపారస్తులు రోడ్లపై ఎక్కడపడితే అక్కడ అడ్డంగా నిలిపి ట్రాఫిక్ అంతరానికి పాల్పడుతున్నారని అలా పడితే చట్టపరంగా వారిపై చర్యలు తీసుకుంటామని తెలియజేశారు, ట్రాఫిక్ అంతరానికి ప్రజలు, వాహందారులు, తోపుడు బండి వ్యాపారస్తులు సహకరించాలన్నారు, వాహనదారులు ప్రతి ఒక్కరు పోలీసు నిబంధనలు పాటిస్తూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పలువురు వాహనదారులకు తెలియజేశారు,వీరి వెంట పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## గ్రామీణ ప్రాంతాలలో పర్యాటక వృద్ధికి గృహ వసతులు పెంపు పై మాగుంట ప్రశ్న

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 6)

దేశం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాలలో పర్యాటక అభివృద్ధికి గ్రామాలలో ఇళ్ళలో పర్యాటకులకు వసతి పెంపుదలకు ప్రభుత్వ పథకాలు, నమోదయిన ఇళ్ళు, ఇళ్ళ యజమానులకు శిక్షణ, ఆర్థిక సహాయాలు, వసతులపై మోడల్ విధానం, కేటాయించిన వాడిన నిధులు గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. ఆయన అడిగిన ప్రశ్నకు కేంద్ర పర్యాటకశాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ సమాధానమిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాలలో పర్యాటకం పెంపుదలకు ప్రధాన్ మంత్రి జన్ జాతీయ ఉన్నత్ గ్రామ అభియాన్ పథకాన్ని అమలుచేయుచున్నదని, ప్రతి రాష్ట్రానికి రూ. 5 కోట్లు వరకు నిధులు ఇవ్వబడునని, ఈ పథకం క్రింద ఆరు గ్రామాల పరిధిలో ఒక గ్రామంలో 5 నుంచి 10 ఇండ్లకు అనుమతించబడునని తెలిపారు. కేంద్ర పర్యాటక శాఖ వారు ఇంక్రిడిబిల్ ఇండియా హోంస్టే యస్టాబ్లిష్మెంట్ పథకం క్రింద గ్రామాలలో నమోదుబడిన ఇళ్ళను గోల్డ్ మరియు సిల్వర్ వర్గాలుగా నమోదు చేస్తుందని మరియు వసతులు తదితర ఏర్పాట్లపై అన్ని మార్గదర్శకాలను ఇళ్ళ యజమానులకు తెలియజేస్తుందని తెలిపారు. దేశం మొత్తంలో గ్రామీణ ప్రాంతాలలో పర్యాటకుల కొరకు 4,880 ఇళ్ళు నమోదుకాగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 26 నమోదయ్యాయని మరియు దేశం మొత్తంలో రూ.897 లక్షలు మంజూరు కాగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రూ.23 లక్షలు మంజూరయ్యాయని కేంద్ర మంత్రి తెలియజేశారు.

## జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్‌గా షేక్ మహ బూబ్ వలి నియామకం

### నియామకపత్రం అందజేసిన కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిలమ్మ



(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, డిసెంబర్ 6)

ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ నూతన చైర్మన్‌గా మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని తర్లుపాడు మండలం తుమ్మలచెరువు గ్రామానికి చెందిన ఎక్స్ సర్వీస్ మెన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెం ట్ పూర్వ ప్రధాన కార్యదర్శి గా పనిచేసిన షేక్ మహబూబ్ వలి జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్‌గా నియమిస్తూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి నియామక పత్రాన్ని విజయవాడలోని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆంధ్రరత్న భవన్‌లో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా షేక్ మహబూలి మాట్లాడుతూ తనమీద నమ్మకంతో ఈ పదవి బాధ్యతలు అప్పజెప్పినందుకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలరెడ్డి, కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్ వలి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదాకి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని మహబూబ్ వలి తెలిపారు.

## స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేసిన యశ్వంత్ ఎడ్యుకేషన్ సొసైటీ

### మెటీరియల్స్ పంపిణీ చేస్తున్న డాక్టర్ మొర్రి పిచ్చయ్య







(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, డిసెంబర్ 6)

కొమరోలు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అల్లీనగరంలో స్టడీ మెటీరియల్స్ పంపిణీ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయినీరాలు పద్మజ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా కొమరోలు మండల విద్యాశాఖ అధికారి-2 వెంకటరత్నం హాజరయ్యారు. పాఠశాలలో చదువుకున్న 10.వ తరగతి విద్యార్థులకు ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ తయారు చేసిన స్టడీ మెటీరియల్స్ ను యశ్వంత్ ఎడ్యుకేషన్ సొసైటీ గౌరవ అధ్యక్షులు డాక్టర్ మొర్రి పిచ్చయ్య తన సొంత నిధుల నుంచి ఖర్చు చేసి పాఠశాల విద్యార్థులకు పంపిణీ చేశారు. విద్యార్థులు పరీక్షలు వ్రాసేటప్పుడు తీసుకోవాల్సిన మెలకువలను మండల విద్యాశాఖ అధికారి తెలియజేశారు. ఈ సందర్భంగా హిందీ టీచర్ పిచ్చయ్య మాట్లాడుతూ విద్యార్థులు ఈ మెటీరియల్ ఉపయోగించుకొని అత్యధిక మార్కులు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలలో పాఠశాల సిబ్బంది జనార్దన రాజు, చంద్రమోహన్, కృష్ణమూర్తి, శివరామ్, తదితరులు పాల్గొని పిచ్చయ్యను అభినందించారు.

# సర్వేరెడ్డిపాలెం గ్రామంలో రూ.32 లక్షలతో సురక్షిత తాగునీటి సదుపాయం

**జిల్లా కలెక్టర్ పి రాజాబాబు**









(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 6)

భగీరథ కెమికల్స్ వారు సిఎస్ఆర్ కింద సర్వేరెడ్డిపాలెం గ్రామంలో 32 లక్షలతో సురక్షిత తాగునీటి సదుపాయం, వాకింగ్ ట్రాక్, మెడికల్ క్యాంప్ ఆపరేషన్స్, డిజిటల్ బోర్డ్స్ ఏర్పాటు చేయడంతో పాటు ఈ గ్రామాన్ని దత్తతు తీసుకోవడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు అన్నారు. ఒంగోలు మండలం, సర్వేరెడ్డిపాలెం గ్రామంలో పి4 భాగంగా భగీరథ ఇండస్ట్రీస్ వారి సహకారంతో ఎస్కెఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.18 లక్షలతో ఏర్పాటు చేసిన ఉచిత మంచినీటి ఆర్ఓ ప్లాంట్‌ను శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, పిడిసిసి బ్యాంక్ చైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య, ఒంగోలు మార్కెట్ యార్డు చైర్మన్ వెంకట్రావు, భగీరథ ఇండస్ట్రీస్ ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజాబాబు మాట్లాడుతూ భగీరథ కెమికల్స్ వారు సిఎస్ఆర్ కింద సర్వేరెడ్డిపాలెం గ్రామంలో రూ.32 లక్షలతో సురక్షిత తాగునీటి సదుపాయం, వాకింగ్ ట్రాక్, మెడికల్ క్యాంప్ ఆపరేషన్స్, డిజిటల్ బోర్డ్స్ ఏర్పాటు చేయడంతో పాటు ఈ గ్రామాన్ని దత్తతు తీసుకోవడం అభినందనీయమన్నారు. సమాజం మనకు చాల చేసింది, ఆ సమాజానికి తిరిగి మనం చేయాలి అనే నినాదంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సరికొత్త పి4 కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. సమాజంలో ఉన్నత స్థానాలకు చేరుకున్న వ్యక్తులు పే బ్యాక్ సొసైటీ నినాదంతో ఆ గ్రామానికి అక్కడ ఉన్న ప్రజలకు మంచి చేయాలన్న ఉద్దేశ్యంతో భాగీరథ కెమికల్స్ వారు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా భాగీరథ కెమికల్స్ ప్రతినిధులు వెంకటరామయ్యకు జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. 2023-24 లో రూ.99 లక్షలు, 2024-25లో రూ.88లక్షలు, ఈ సంవత్సరం ఇప్పటి వరకు 32 లక్షలు, ఇలా భగీరథ కెమికల్స్ వారు ప్రతి సంవత్సరం సిఎస్ఆర్ కింద నిధులు ఖర్చు చేయడం అభినందనీయమన్నారు. నేటి పరిస్థితుల్లో సురక్షిత నీరు అనేది చాల ముఖ్యమని, రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ మాసం అంతా జల సురక్షా కింద ప్రకటిస్తూ ఈ కార్యక్రమం కింద ప్రతి గ్రామంలో వాటర్ ట్యాంకులు, ఆర్ఓ ప్లాంట్స్‌ను శుభ్రం చేయడం, రిపేరు చేయడం జరుగుచున్నదన్నారు. దాత వచ్చి గ్రామానికి ఏదైనా చేసారంటే దాన్ని మనమంతా జాగ్రత్తగా చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ఆర్ఓ ప్లాంట్ ను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కేవలం లాభాపేక్ష కాకుండా సమాజానికి తనవంతు సాయం చేయాలన్న మంచి ఉద్దేశ్యంతో మంచి కార్యక్రమాలు చేస్తున్న భగీరథ కెమికల్స్ వారిని మరోసారి అభినందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు మాట్లాడుతూ భగీరథ కెమికల్స్ వారు ఈ రోజు సర్వేరేడ్డిపాలెం గ్రామంలో రూ.18 లక్షలతో ఆర్ఓ ప్లాంట్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. భగీరథ కెమికల్స్ వారు యర్రజెర్ల, సర్వేరేడ్డిపాలెం, చెరుకుమూడిపాలెం, వెంగముక్కలపాలెం గ్రామాలను దత్తతు తీసుకుని గ్రామ ప్రజలకు అవసరమైన కార్యక్రమాలను సి.ఎస్.ఆర్ కార్యక్రమం కింద చేపట్టడం జరుగుచున్నదన్నారు. ప్రజలందరూ సురక్షితమైన తాగునీరు తాగాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. పూర్వకాలంలో ప్రజలు బావుల్లో, చెరువుల్లోని నీటిని తాగునీటి అవసరాలకు వినియోగించే వారమని, నేటి ప్రస్తుత పరిస్థితుల్లో తాగునీటి వినియోగించడంలో జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికే యర్రజెర్ల, వెంగముక్కలపాలెంలో భగీరథ కెమికల్స్ వారు ఆర్ఓ ప్లాంట్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, మదర్‌థెరిసా కాలనీలో కుడా ఏర్పాటు చేయమని కోరడం జరిగిందని, భగీరథ కెమికల్స్ వారు ఒప్పుకోవడం జరిగిందన్నారు. భగీరథ కెమికల్స్ వారు ప్రజల కోసం చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. అనంతరం పశుసంవర్థక శాఖ ఆధ్వర్యంలో 50 శాతం రాయితీ పై గ్రామ ప్రజలకు పశువుల దాణాను పంపిణీ చేసి, మొక్కలు నాటారు. అనంతరం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా గ్రామంలో గల అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు రెవెన్యూ డివిజనల్ అధికారి లక్ష్మీ ప్రసన్న, సిపిఓ సుధాకర్‌రెడ్డి, గ్రామా ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కృతజ్ఞతాపూర్వకంగా క్షీరాభిషేకం

(షణ్ముఖ వెలుగు, పొదిలి, డిసెంబర్ 6)



శనివారం బెల్లంకొండ నగర్ సమీపంలో ఒంగోలు - కర్నూలు ప్రధాన రహదారి వద్ద మార్కాపురం కేంద్రంగా నూతన జిల్లాగా నోటిఫికేషన్‌లో పొందుపరిచిన శుభ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,జిల్లా సాధనా కమిటీ కన్వీనర్ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి చిత్రపటాలకు కృతజ్ఞతాపూర్వకంగా క్షీరాభిషేకము కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిడిపి నాయకులు డాక్టర్ బెల్లంకొండ శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. పొదిలి ఏఎంసీ చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంసా, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గునుపూడి భాస్కర్, మాదాలవారిపాలెం సొసైటీ ప్రెసిడెంట్ ఎర్రంరెడ్డి వెంకటేశ్వర రెడ్డి ప్రసంగిస్తూ ఉమ్మడి ప్రకాశం జిల్లా పశ్చిమప్రాంత ప్రజల చిరకాల వాంఛ మార్కాపురం కేంద్రంగా నూతన జిల్లా ఏర్పాటు చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్, జిల్లా పోరాట సమితి కన్వీనర్, ఎమ్మెల్యేలు కందుల నారాయణరెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి, ఎర్రగొండపాలెం టిడిపి ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు లకు ప్రత్యేక కృతజ్ఞతాపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. మార్కాపురానికి అతి సమీపంలో ఉన్న దొనకొండ, కురిచేడు మండలాలను కూడా నూతన జిల్లాలో చేర్చాలని ముఖ్యమంత్రికి విన్నవించారు. కొత్తగా ఏర్పాటు చేసే మార్కాపురం జిల్లాకు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ సంస్థలు ఏర్పాటు చేయడానికి గాను కొన్ని వేల ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్న దొనకొండ మండలాన్ని కూడా మార్కాపురం జిల్లాలో చేరిస్తే అభివృద్ధికి దోహదపడుతుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. గౌరవ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పశ్చిమ ప్రాంత శాసనసభ్యులందరినీ సమన్వయం చేసుకొని కృషి, పట్టుదలతో నూతన జిల్లాను ప్రగతి పథంలో నడిపిస్తారని, అదే విధంగా రానున్న రెండు సంవత్సరాలలో లివెలుగొండ ప్రాజెక్టు ను కూడా పూర్తి చేసి ఈ ప్రాంత భూములు సస్యశ్యామలం చేస్తారనీ తెలిపారు. భవిష్యత్తులో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సారథ్యంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అభివృద్ధిలో ముందంజలో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్డీయే కూటమి నాయకులు, జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి, పొదిలి మండల టీడీపీ అధ్యక్షులు దొర్నాల అంజిరెడ్డి, కల్లూరి రవికుమార్‌రెడ్డి(టిడిపి), చాతరాసి సుబ్బారావు, భార్గవ నాయుడు(జనసేన), జవ్వాజి నరసింహారావు, శైలు (జనసేన) ఐలా ఏడుకొండలు, కారంశెట్టి కిషోర్ (బీజేపీ), తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, డిసెంబర్ 6)

మండల కేంద్రమైన ఉలవపాడు జీ వి ఎస్ ఎం ప్రభుత్వ జూనియర్ కాలేజ్ నందు శనివారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా ఇంచార్జ్ ప్రిన్సిపాల్ గారపాటి గోపీచంద్ ప్రకాష్ తమ అధ్యాపక సిబ్బంది తో కలిసి ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపల్ గారపాటి గోపీచంద్ ప్రకాష్, అధ్యాపక సిబ్బంది పాల్గొని అంబేద్కర్ గారు దేశానికి చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు.

# క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో 8న ‘స్మార్ట్ ఇండియా హ్యాకథాన్’ 2025 గ్రాండ్ ఫినాలే

### వర్చువల్‌గా పాల్గొననున్న ప్రధాని నరేంద్ర మోడి - మూడో సారి నోడల్ సెంటర్‌గా క్విస్ కళాశాల

### వివిధ రాష్ట్రాల నుంచి పాల్గొన్ననున్న 20 టీమ్ లు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 6)

కేంద్ర ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ ఇన్నోవేషన్ సెల్, అఖిల భారత సాంకేతిక విద్యామండలి (ఏఐసీటీఈ) జాతీయ స్థాయిలో ఈ నెల 8, 9వ తేదీ స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ - 2025 (ఎస్ఐహెచ్-2025) నిర్వహించనున్నారు. ‘స్మార్ట్ ఇండియా హ్యాకథాన్’ 2025 సాఫ్ట్ వేర్ ఎడిషన్ ఫైనల్ పోటీలకు ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాల ఆతిథ్యం ఇవ్వనుందని క్విస్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి శ్రీ గాయత్రి తెలియజేశారు. కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను సూర్య కల్యాణ్ చక్రవర్తి శనివారం ప్రారంభించారు. స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ కి క్విస్ ఇంజనీరింగ్ కళాశాల మూడోసారి ఆతిథ్యం ఇస్తుందని తెలియజేశారు. గతంలో హార్డ్ వేర్ ఎడిషన్, సాఫ్ట్ వేర్ ఎడిషన్ నిర్వహించామని ఈఏడాది సాఫ్ట్ వేర్ ఎడిషన్ కి ఆతిథ్యం ఇస్తున్నామన్నారు. క్విస్ కళాశాలకు మూడోసారి అవకాశం ఇచ్చినందుకు ఐఏసీటీఈ, విద్యామంత్రిత్వ శాఖ ఇన్నోవేషన్ సెల్ కి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఏపీలో కేవలం మూడు కాలేజీలను మాత్రమే కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసిందని, దానిలో తమ కళాశాల ఒకటి అని ఆయన అన్నారు. వివిధ రాష్ట్రాల నుంచి 20 టీమ్ లు ఈ స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ లో పాల్గొని నాలుగు ప్రాబ్లమ్ స్టేట్మెంట్లకు పరిష్కారాలు కనుక్కుంటారని అన్నారు. క్విస్ తోపాటు దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లోని మరో 60 విద్యాలయాలు, ఐఐటీల్లో జరిగే ఈ స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ లో ప్రధాని నరేంద్రమోదీ 8వ తేదీ వర్చువల్‌గా విద్యార్థులతో మాట్లాడతారని చెప్పారు. వికసిత భారత్, ఆత్మ నిర్భర భారత్, మేక్ ఇన్ ఇండియా లక్ష్యంగా ఇన్నోవేషన్ తదితర అంశాలపై ప్రధాని మాట్లాడనున్నారని, విద్యార్థులకు ప్రధాని మోడీ చేసే సూచనలు వినేందుకు తమ విద్యార్థులు ఎదురుచూస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు, ఎస్ ఐ హెచ్ 2025 క్విస్ నోడల్ సెంటర్ కన్వీనర్ డాక్టర్ డి. బుజ్జిబాబు, కో - కన్వీనర్ డాక్టర్ భార్గవ్, వివిధ విభాగాల హెచ్ వోడీలు, డీన్ లు, డైరెక్టర్లు పాల్గొన్నారు.






**8160 మంది పోటీదారులు...**

స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ 2025 కోసం దేశవ్యాప్తంగా 1,42,715 టీమ్ లు తమ ఐడియాలతో ముందుకు వచ్చారు. వారిలో 1360 టీమ్ లను ఫైనల్స్ కు ఎంపిక చేశారు. మొత్తం 60 నోడల్ సెంటర్లలో దాదాపు 8160 మంది పోటీ పడనున్నట్లు ఏఐసీటీఈ ప్రకటించింది. ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ లక్ష్యంగా వివిధ రాష్ట్రాల విద్యార్థులను వేర్వేరు రాష్ట్రాల్లోని నోడల్ సెంటర్లకు పంపేలా చర్యలు తీసుకున్నారు. ఒక జట్టుగా

# సైనికుల త్యాగం ఎప్పటికీ మరువలేం

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్









(షణ్ముఖ వెలుగు, బాపట్ల, డిసెంబర్ 6)

జాతీయ భద్రత కోసం అహర్నిశలు కృషి చేస్తున్న సైనికుల త్యాగం ఎప్పటికీ మరువలేమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. శనివారం, స్థానిక కలెక్టరేట్లోని వీక్షణ సమావేశ మందిరంలో సాయుధ దళాల పతాక దినోత్సవం కార్యక్రమంనకు జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సాయుధ దళాల పతాక దినోత్సవ కార్యక్రమానికి ఆహ్వానించినందుకు ధన్యవాదాలు తెలిపారు. జిల్లా సైనిక వెల్ఫేర్ బోర్డు చైర్మన్గా ఉండటం గర్వకారణమని ఆయన అన్నారు.భారతదేశం కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టి సరిహద్దులను కాపాడుతున్న సైన్యం, నౌకాదళం, వాయుసేన వీరజవాన్లకు గౌరవం తెలుపుతూ ప్రతి సంవత్సరం డిసెంబర్ 7ను అర్మ్డ్ ఫోర్సెస్ ఫ్లాగ్ డే గా దేశవ్యాప్తంగా జరుపుకుంటున్నామని ఆయన తెలిపారు.దేశ రక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న జవాన్లు, మాజీ సైనికులు, వీరమరణం పొందిన సైనికుల కుటుంబాలకు మనఃపూర్వక కృతజ్ఞతలు తెలపడానికి ఈ కార్యక్రమం ఒక ప్రత్యేక వేదికగా నిలుస్తుందని ఆయన తెలిపారు.భారతదేశ రక్షణలో సరిహద్దుల్లో తమ ప్రాణాలను పణంగా పెట్టి పనిచేస్తున్న సైనికుల సంక్షేమ నిధికి విరాళాల సేకరణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన అన్నారు. భారతదేశ సరిహద్దుల్లో సైన్యం, నౌకాదళం, వాయుసేన రంగాల్లో పనిచేసి అక్కడ సంపూర్ణ సేవలు అందిస్తున్న మరియు పదవీ విరమణ పొంది మిగిలిన శేష జీవితాన్ని సంతోషదాయకంగా గడిపే విధంగా చూడటానికి బోర్డు చైర్మన్గా కలెక్టర్ ను నియమించినట్లు ఆయన తెలిపారు. భారతదేశ రక్షణలో సైనికులు చలి,వాన, ఎండ, మంచును లెక్క చేయక, విపత్తుల సమయంలో వారి ప్రాణాలను పణంగా పెట్టి పని చేస్తారని ఆయన అన్నారు. వారికి సమాజంలో మంచి గౌరవం గుర్తింపు ఉంటుందని ఆయన తెలిపారు. సైనికులు వారి వ్యక్తిగత వ్యవహారాల గురించి ఆలోచించక, వారి పని గురించి మాత్రమే ఆలోచిస్తారని ఆయన అన్నారు. అన్ని త్యాగాల కంటే గొప్ప త్యాగం ప్రాణత్యాగమని ఆయన అన్నారు. వీరు సమాజంలో ఒక రోల్ మోడల్ గా ఉండాలని, వీరు దేశ రక్షణకు సంబంధించి యువతలో అవగాహన కల్పించి వారిని సైన్యం, నౌకాదళం, వాయుసేన దళాలలో చేరే విధంగా ప్రోత్సహించాలని ఆయన అన్నారు. 1949 నుండి ప్రారంభమైన ఈ దినోత్సవం భారత పౌరులలో జాతీయ భద్రత పట్ల అవగాహన, సైనికుల పట్ల గౌరవభావం పెంచడంతో పాటు, వీరజవాన్ల సంక్షేమం కోసం నిధులు సేకరించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు.ఈ నిధులు గాయపడిన జవాన్లు, వీరమరణం పొందిన వారి కుటుంబాలు, రిటైర్డ్ సైనికులు, మాజీ సైనికుల పునరావాస కార్యక్రమాల కోసం వినియోగించ బడతాయని ఆయన అన్నారు. దేశ రక్షణ కోసం నిరంతరం అప్రమత్తంగా ఉండే మన భద్రతా బలగాలు ఎదుర్కొనే సవాళ్లు అత్యంత క్లిష్టమైనవైనా, దేశ సార్వభౌమతను కాపాడడంలో వారు చూపుతున్న ధైర్యసాహసాలు ప్రశంసనీయమైనవి ఆయన అన్నారు. వారిని మనం స్మరించుకోవడం మాత్రమే కాకుండా వారి కుటుంబాలను సైతం మన సేవాభావంతో ఆదుకోవడం ప్రతి పౌరుడి కర్తవ్యంగా భావించాలని ఆయన అన్నారు. 2024 సంవత్సరంలో ఈ కార్యక్రమంలో భాగంగా సైనిక కుటుంబాల సహాయ నిధికి బాపట్ల జిల్లా నుండి 16 లక్షల 80 వేల రూపాయలు సేకరించి విరాళంగా అందజేయడ మైనదని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు.రాష్ట్రంలో జిల్లా రెండో స్థానంలో నిలిచిందని, ఈ సందర్భంగా డిసెంబర్ 16వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకోవడానికి ఆహ్వానం అందిందని ఆయన తెలిపారు. ఈ సంవత్సరం 25 లక్షల రూపాయలు విరాళాల సేకరణకు నిర్దేశించినట్లు, ఈ మొత్తం సేకరించి సైనిక సహాయ నిధికి అందజేసి జిల్లా మొదటి స్థానంలో ఉండే విధంగా ప్రతి ఒక్కరు విరాళాలు అందజేయాలని, తనవంతు విరాళం సహాయ నిధికి అందజేశారు. పదవి విరమణ పొందిన సైనిక కుటుంబాలకు హెల్త్ క్యాంపులు నిర్వహించుటకు, వారి సమస్యల పరిష్కారంకు ప్రత్యేక సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ జిల్లా సైనిక సంక్షేమ అధికారికి సూచించారు. జిల్లాలో సైనిక కుటుంబాలకు ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా ప్రతిరోజు ఉదయం 11 నుంచి 12 గంటల వ్యవధిలో జిల్లా కలెక్టర్ వారిని సంప్రదించవచ్చని ఆయన తెలిపారు.దేశం కోసం ప్రాణత్యాగం చేసిన వీరులకు మా శిరసువందనం. వారి కుటుంబాలకు మన బలమైన మద్దతు ఎల్లప్పుడూ ఉంటుంది. ఈ కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమ అధికారి ఆర్ గుణ షీలా, బాపట్ల ఎక్స్ సర్వీస్మెన్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంస్థ రాష్ట్ర ప్రెసిడెంట్ తాండ్ర సాంబశివరావు, మాజీ సైనికులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సేవలన్ని ప్రజలకు సులభతరంగా అందుబాటులోకి తీసుకురావాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, డిసెంబర్ 6)

ప్రభుత్వ సేవలన్ని ప్రజలకు సులభతరంగా అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. వార్డు, గ్రామ సచివాలయాల ద్వారా అందుతున్న ప్రభుత్వ సేవలపై ఎంపీడీవోలతో కలెక్టర్ శనివారం వీక్షణ సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలన్ని ప్రజలకు చేరువయ్యేలా కృషి చేయాలని కలెక్టర్ అన్నారు. కౌశలంలో పంచాయతీ కార్యదర్శుల సేవలను కలెక్టర్ ప్రశంసించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి నుంచి మండల గ్రామ, వార్డు సచివాలయాల అధికారిగా పదోన్నతి పొందిన వారంతా ప్రజల కొరకు పని చేయాలన్నారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు అందించడమే లక్ష్యం కావాలన్నారు. ఈకేవైసీ 18,000 పెండింగ్ ఉండడంపై ఆరా తీశారు. ప్రతిరోజు 300 తగ్గకుండా ఈకేవైసీ నవీకరణ చేయాలన్నారు. ఆటో డ్రైవర్ల సేవలో ఎనిమిది మందికి నగదు పెండింగ్ ఉండడంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. తక్షణమే వారికి అందేలా చూడాలన్నారు. తల్లికి వందనం పథకం లబ్ధిదారులకు నగదు పెండింగ్ లో ఉన్నవారికి తక్షణమే నగదు వెళ్లేలా చర్యలు తీసుకోవాలన్నారు. బాపట్లలో 77 మందికి, చీరాలలో 63 మందికి పెండింగ్ లో ఉందన్నారు. మీ సేవ పోర్టల్ లో నగదు చెల్లింపులు పెండింగ్ లో ఉండడంపై ఆరా తీశారు. ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి నగదు చెల్లించాలన్నారు. పాన్ కార్డు నవీకరణ వేగంగా జరగాలన్నారు. అసంపూర్తిగా ఉన్న సచివాలయాల భవనాల నిర్మాణ పనుల వివరాలపై నివేదిక ఇవ్వాలన్నారు. పదో తరగతిలో విద్యార్థులు ఈ సంవత్సరం నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా మండల విద్యాశాఖ అధికారులు పర్యవేక్షించాలని కలెక్టర్ తెలిపారు. ఉపాధ్యాయులు పిల్లలకు పాఠాలు చెప్పడంతోపాటు సమాజంపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. సామాజిక బాధ్యతను విద్యార్థులకు తెలియజేయాలన్నారు. మెగా పీటీఎం జిల్లాలో జయప్రదంగా నిర్వహించిన ఎంఈఓ లను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. మీరంతా చిత్త శుద్ధితో పనిచేయడం ద్వారానే మంచి ఫలితాలు వచ్చాయన్నారు. ఇదే స్ఫూర్తితో పని చేయాలని, పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు రావాలని పలు సూచనలు చేశారు. బడి బయట పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించే బాధ్యత ఎంఈఓలు, ఉపాధ్యాయులపై ఉందన్నారు. విద్యార్థుల బయోమెట్రిక్ నవీకరణ వేగంగా చేయాలన్నారు. అపార్ ఐడి పక్కాగా నమోదు జరగాలన్నారు. పాఠశాలల్లో మరుగుదొడ్ల నిధులు పరిశుభ్రతకు వినియోగించాలని, వాటిని పూర్తిగా అధికారులు పర్యవేక్షించాలన్నారు. ఎంఈఓ లు తనిఖీలకు వెళ్ళినప్పుడు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉప విద్యాశాఖ అధికారి గంగాధర్ రావు, ఏ ఎస్ ఓ సంజయ్ కుమార్, గ్రామ, వార్డు సచివాలయాల జిల్లా ఇన్చార్జి, డి ఎల్ డి వో విజయలక్ష్మి, జిల్లా కోఆర్డినేటర్ యశ్వంత్, ఎంపీడీవోలు, ఎంఈవోలు, తదితరులు పాల్గొన్నారు.




# కంభం ఆర్టీసీ బస్టాండ్ చోరీ కేసు ఛేదించిన ఎస్ఐ నరసింహారావు

## సిబ్బందిని ప్రశంసించిన ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు




(షణ్ముఖ వెలుగు, కంభం, డిసెంబర్ 6)

కంభం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన చోరీ కేసును ఎస్ఐ బి నరసింహారావు నేతృత్వంలో పోలీసులు విజయవంతంగా ఛేదించారు. ఈ కేసులో పోలీస్ సిబ్బంది, హెూమ్ గార్డుల సమన్వయంతో నిందితుడిని గుర్తించి నగదు రికవరీ చేశారు. కేసు వివరాలను ఎస్ఐ నరసింహారావు శనివారం మీడియాకు తెలిపారు. నవంబర్ 19వ తేదీ రాత్రి సమయంలో కంభం గ్రామం ఆర్టీసి బస్టాండ్ వద్ద రూ.3,200నగదు చోరీ జరిగినట్లు ఫిర్యాదు అందుకున్నారు. వెంటనే పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఎస్ఐ బి నరసింహారావు సూచనలతో ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి, సాంకేతిక ఆధారాలు, స్థానిక సమాచారంతో దర్యాప్తును ముమ్మరం చేశారు. ఈ క్రమంలో శనివారం ఉదయం 11 గంటల సమయంలో కంభం బస్టాండ్ పరిసరాల్లో అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించారు. చోరీ చేసినట్లు అంగీకరించాడు. నిందితుడి వద్ద నుంచి రూ.510 నగదు స్వాధీనం చేసుకున్నారు. కేసును ఛేదించడంలో ఎస్ కె బషీర్, పీరయ్య, ఎన్ లాజర్, వెంకయ్య, ఎన్ రాజు, డ్రైవర్ హెూంగార్డు షేక్ ఖాదర్ ఇతర పోలీస్ సిబ్బంది కీలక పాత్ర పోషించినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు కేసును సత్వరమే ఛేదించి నిందితుడిని పట్టుకున్న ఎస్ఐ బి నరసింహారావుతో పాటు పోలీస్ సిబ్బంది, హెూమ్ గార్డులను ప్రత్యేకంగా ప్రశంసించారు. ప్రజల ఆస్తులు, భద్రత పరిరక్షణలో ఇలాంటి అప్రమత్తత కొనసాగాలని ఎస్పీ సూచించినట్లు వెల్లడించారు. ప్రజలు ఎలాంటి అనుమానాస్పద ఘటనలు గమనించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని పోలీసులు కోరారు.

# అంబేద్కర్ ఆశయాలను నిజం చేద్దాం

## మీసాల మురళి యాదవ్

### వినుకొండ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్. బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నివాళులు



(షణ్ముఖ వెలుగు, వినుకొండ, డిసెంబర్ 6)

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా వినుకొండలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మీసాల మురళీ కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈ సందర్భంగా నరసరావుపేట రోడ్డులోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ మురళీ యాదవ్ మాట్లాడుతూ "అంబేద్కర్ గారు అణగారిన వర్గాల అభ్యున్నతికి, సమాజంలో సమానత్వం కోసం చేసిన కృషి చిరస్మరణీయమైనది. ఆయన చూపిన మార్గంలో పయనించడం మనందరి బాధ్యత," అని తెలిపారు. డాక్టర్ అంబేద్కర్ విద్యాభ్యాసం అప్పటి విషయాలను తెలియజేశారు వారి ఆశయాలను నిజం చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరంతరం కృషి చేస్తున్నారనీ, అదే విధంగా, వినుకొండ శాసనసభ్యులు రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు అంబేద్కర్ చూపిన మార్గంలోనే నడుస్తూ, నియోజకవర్గంలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడుతున్నారు," అని కొనియాడారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు దాసరి కోటేశ్వరరావు లాయర్ సిద్దయ్య గారు రాష్ట్ర యాదవ కార్పొరేషన్-డైరెక్టర్ బత్తుల గోవిందరాజులు, తెలుగుదేశం పార్టీ (పట్టణ) అధ్యక్షుడు బొంకురి రోశయ్య, యార్డ్ వైస్ చైర్మన్ కాలంగి శ్రీనివాస్ రావు, సీనియర్ నాయకుల షేక్ జానీ, పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు పువ్వాడ కృష్ణ, గర్నపూడి ఈశ్వరయ్య బాలయ్య గురవయ్య, వార్డు కౌన్సిలర్ నందికొండ నరసింహారావు, రియల్ ఎస్టేట్ జానీ వినుకొండ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు యోగేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# వైసీపీ పార్టీ ఉనికి కోసం పోరాడుతోంది

## నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జ్ కందుల రామిరెడ్డి





(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, డిసెంబర్ 6)

వైసీపీ పార్టీ ఉనికి కోసం పోరాడుతోందని నియోజకవర్గ క్లస్టర్ ఇన్ఛార్జి కందుల రామిరెడ్డి అన్నారు. మార్కాపురం పట్టణంలోని 12, 13 వార్డుల్లో సంయుక్తంగా నిర్వహించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి చంద్రన్న మార్కాపురం జిల్లా ప్రకటించినందుకు కృతజ్ఞత సభ, పాలాభిషేకం కార్యక్రమంలో మార్కాపురం నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జ కందుల రామిరెడ్డి పాల్గొన్నారు. ఎంతో వెనుకబడిన పశ్చిమ ప్రకాశం ప్రాంతానికి నూతన జిల్లా ఏర్పడితేనే న్యాయం జరుగుతుందని అప్పటి వైసిపి ప్రభుత్వం మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో జేఏసీగా ఏర్పడి అన్ని పార్టీల సహకారంతో 63 రోజులు పాటు ఉద్యమం చేశారన్నారు. అది గుర్తించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన పుట్టినరోజు వేడుకలను మార్కాపురంలో జరుపుకున్నప్పుడు మార్కాపురం ప్రత్యేక జిల్లా ఇస్తానని వాగ్దానం చేసి ఇప్పుడు ప్రత్యేక జిల్లా ప్రకటించారన్నారు. వారికి ఈ ప్రాంత ప్రజలు ఎప్పటికీ రుణపడి ఉంటారన్నారు. వెలుగొండ ప్రాజెక్టు విషయంలో కూడా అప్పటి వైసిపి పాలకులు మోసం చేశారని, ప్రాజెక్టు పూర్తి కాకుండానే పూర్తి చేశామని చెప్పి జాతికి అంకితం చేసి వెళ్ళిపోయారన్నారు. కాని ఇప్పటికీ ఆ ప్రాజెక్టు పూర్తి కావడానికి ఇంకా రూ.4,000 కోట్లు అవసరమవుతాయన్నారు. త్వరలోనే వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసి తెలుగుదేశం ప్రభుత్వం పశ్చిమ ప్రాంత ప్రజలపై ఉన్న ప్రేమను చూపిస్తుందన్నారు. ప్రత్యేక జిల్లా ద్వారా ఈ ప్రాంత ప్రజలు, రైతులు, విద్యార్థులు, నిరుద్యోగులు, వ్యాపార వర్గాలు ఎంతో అభివృద్ధి చెందుతారన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ ఇల్లు, ఇళ్ల స్థలాలకు దరఖాస్తులు చేయించండి

### ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు



(షణ్ముఖ వెలుగు, వినుకొండ, డిసెంబర్ 6)

ప్రధానమంత్రి ఆవాస్ యోజన – ఎన్టీఆర్ పథకం కింద ఇళ్ల నిర్మాణానికి దరఖాస్తు ప్రక్రియ సోమవారంతో ముగుస్తుందని వినుకొండ నియోజకవర్గంలోని టిడిపి, జనసేన, బిజెపి కూటమి నాయకులు అర్హులైన ప్రతి ఒక్క పేదవానితో దరఖాస్తులు చేయించాలని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు కోరారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేద ప్రజలకు సొంత ఇల్లు నిర్మించుకునేందుకు కూటమి ప్రభుత్వం "అందరికీ ఇల్లు" పథకాన్ని అమలు చేసి సొంత ఇల్లు లేని వారికి ఇంటి స్థలం మంజూరు చేస్తుందని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు నివేశన స్థలాన్ని కేటాయిస్తుందని తెలిపారు. సొంత ఇల్లు లేని కుటుంబాలకు ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం రూ. 2.50 లక్షల వరకు ప్రభుత్వం సాయం అందిస్తుందని, అర్హులైన పేదలు గ్రామ సచివాలయాలకు వెళ్లి దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే రేషన్ కార్డు లేని వారు కూడా నూతన రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. దరఖాస్తు చేసేందుకు సచివాలయాలకు వెళ్లిన సమయంలో దరఖాస్తు ఆన్లైన్ నమోదు చేయమని ఎవరైనా సచివాలయ సిబ్బంది నిరాకరిస్తే వెంటనే తమ దృష్టికి, లేదా చీఫ్ విప్ కార్యాలయం సిబ్బంది దృష్టికి తీసుకువస్తే తగిన చర్యలు తీసుకొని పెట్టిన దరఖాస్తు నమోదు చేయించడం జరుగుతుందని, ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని నియోజకవర్గంలోని అర్హులైన పేదలు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు కోరారు.

## అంబేద్కర్ సామాజిక న్యాయమే దేశానికి శిరోధార్యం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 6)

స్థానిక ఆంధ్ర కేసరి యూనివర్సిటీ నందు శనివారం డాక్టర్ బి. ఆర్. అంబెద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఉపకులపతి ప్రొఫెసర్ డి. వి. ఆర్ మూర్తి శనివారం 69వ భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహాపరి నిర్వాణ దివాస్ ఘనంగా ఆంధ్రకేసరి యూనివర్సిటీలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ దేవీర్ మూర్తి ఉపాకులపతి మాట్లాడుతూ ఈ దేశంలో అణగారిన వర్గాలకు పేద వర్గాలకు బలహీన వర్గాలకు అంబేద్కర్ యొక్క ఆలోచన విధానమే ఆయన యొక్క సమతా మార్గమే ఆయన చేపట్టిన సాంఘిక న్యాయమే ఈ దేశానికి శిరోధార్యం అవసరం అని బోధించు, సమీకరించు, పోరాడు అనేవి ఆయన లక్ష్యసాధనాలు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మరో విశిష్ట అతిథి ఆంధ్రకేసరి యూనివర్సిటీ రిజిస్టర్ ప్రొఫెసర్ బి హరిబాబు మాట్లాడుతూ అంబేద్కర్ యొక్క పోరాటాలు విజ్ఞానము ఆయన రాజ్యాంగంలో పొందుపరిచిన సమానత్వము న్యాయము స్వేచ్ఛ సౌభ్రాతృతము ఈ నాలుగు మార్గాలు ఈ దేశానికి అవసరమని రాజ్యాంగంలో పొందుపరిచారని చట్టం ముందు అందరూ సమానులే అని భావన సామాజిక సామరస్యము లౌకికవాదం ఆయన భావ సిద్ధాంతాలు యువత విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా వ్యవహరించిన యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ యన్. నిర్మలమని మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగము ప్రపంచ దేశాలకు ఆదర్శమని ప్రపంచ మేధావుల మూడో వ్యక్తిగా గుర్తింపబడినారని కొలంబియా విశ్వవిద్యాలయంలో సింబల్ ఆఫ్ నాలెడ్జ్ బిరుదును ఇచ్చి ఆయన విగ్రహం నెలకొల్పే రని స్త్రీలకు సమానమైన హక్కులు రాజ్యాంగంలో పొందుపరిచారని స్త్రీలు విద్య ద్వారానే సమాజం అభివృద్ధి చెందుతుందని సాంఘిక సమానత్వము ఆర్థిక సమానత్వము లేకపోతే రాజకీయ సమానత్వము నిష్ప్రయోజనం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అధికారి జి రాజమోహన్ మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులు ఆదేశిక సూత్రాలు వ్యక్తి స్వేచ్ఛ కోసం పోరాడి అందరికీ ఓటు హక్కు కల్పించాలని తెలియజేశారు. ప్రత్యేక అతిథి జీ సోమశేఖర సీఈ డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్ మాట్లాడుతూ భారత దేశము రాజ్యాంగ లక్షణాలు గొప్పవని సవరించడానికి వీలులేదని సామ్యవాద లౌకిక గణతంత్ర ప్రజాస్వామ్య నిర్మాణానికి అంబేద్కర్ వెలకట్టలేని సేవ చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమ నిర్వహణ సమన్వయకర్త ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవకుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ యొక్క సిద్ధాంతము ఆలోచన విధానము ఈ దేశానికి శరణ్యం అని, ఈ దేశం యొక్క మౌలిక, భౌతిక సారుత్యాన్ని మార్చిన వ్యక్తి అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆహ్వానం పలికిన ఎన్ఎస్ఎస్ వాలంటర్ గ్లోరీ, శివాని, రామ తులసి, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, స్కాలర్సు, స్టూడెంట్స్ పాల్గొన్నారు.

# రైతాంగానికి హాని కలిగించే 2025 ముసాయిదా విత్తన బిల్లును, విద్యుత్ బిల్లును ఉపసంహరించుకోవాలి

బిల్లులకు నిరసనగా ఈ నెల 8, 9,10 తేదీలలో
గ్రామాల్లో జరిగే నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలని పిలుపు
దేశీయ రైతాంగం పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తున్న ప్రధాని
అందుకు వంత పాడుతున్న చంద్రబాబు
బిల్లులు అమలులోకి వస్తే విత్తనంపై హక్కు కోల్పోనున్న రైతన్నలు
ఫెడరల్ స్ఫూర్తికి విఘాతం కలిగేలా కేంద్ర ప్రభుత్వ రైతాంగ వ్యతిరేక నిర్ణయాలు
మీడియా సమావేశంలో సంయుక్త కిసాన్ మోర్చా నాయకుల ధ్వజం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 6)

దేశీయ రైతాంగానికి హాని కలిగించే 2025 ముసాయిదా విత్తన బిల్లును, విద్యుత్ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని సంయుక్త కిసాన్ మోర్చా ప్రకాశం జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. ఈనెల 8, 9, 10 వ తేదీలలో ముసాయిదా రెండు బిల్లులను గ్రామీణ రైతాంగం తగుల పెట్టి తమ నిరసనలు తెలపాలని పిలుపునిచ్చారు. ఒంగోలులోని ఎల్బీజీ భవనంలో సంయుక్త కిసాన్ మోర్చా ప్రకాశం జిల్లా సమితి ఆధ్వర్యంలో మీడియా సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంయుక్త కిసాన్ మోర్చా ప్రకాశం జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2025 విత్తన బిల్లు, విద్యుత్ బిల్లుల ముసాయిదా ప్రకటించి ఈనెల 11వ తేదీ లోపు అభిప్రాయాలు తెలపాలని కోరిందన్నారు. అమెరికాతో ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్కు సిద్ధమవుతున్న సమయంలో కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లును ప్రకటించడం పట్ల దేశీయ రైతాంగాన్ని మోసం చేసే కుట్ర దాగి ఉన్నట్లు అర్థమవుతుందన్నారు. అమెరికా, ఐరోప విత్తన కార్పొరేట్ సంస్థల జన్యు మార్పిడి విత్తనాలను ఎలాంటి ఆంక్షలు లేకుండా, కఠిన చట్టాలు లేకుండా, చర్యలు లేకుండా ఉచితంగా దిగుమతి చేసుకునే వెసులుబాటు కలిగిస్తూ దేశీయ రైతాంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టి వేస్తుంది అన్నారు. రైతులు సాంప్రదాయ విత్తనాలపై తమ హక్కును కోల్పోతారన్నారు. నకిలీ విత్తనాల బారినపడి తీవ్రంగా నష్టపోతారన్నారు. కేంద్రం వెంటనే రెండు ముసాయిదా బిల్లులను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వడ్డే హనుమా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రాల పరిధిలో ఉన్న వ్యవసాయ రంగాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తన చేతుల్లోకి తీసుకొని ఫెడరల్ విధానానికి విఘాతం కలిగిస్తుందన్నారు. దీనికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వంత పాడటం సిగ్గుపడాల్సిన విషయం



అన్నారు. ఈ ముసాయిదా బిల్లులో నకిలీ విత్తనాలు గురించి గానీ, నకిలీ విత్తనాలు సరఫరా చేసే వారిపై తీసుకునే కఠిన నిబంధనలు గాని లేవన్నారు. అసలు నకిలీ విత్తనం అనే పదమే లేదన్నారు. ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పమిడి వెంకట్రావు మాట్లాడుతూ కార్పొరేట్ కంపెనీలు 80% పర్మిషన్ లేని విత్తనాలు గతంలో పెనాల్టీ వేసే అవకాశం ఉందన్నారు. ప్రస్తుత బిల్లు ప్రకారం మొదటి రెండు తప్పులకు పెనాల్టీ లేదన్నారు. తప్పులు నిర్ణయించడానికి ఒక ఆఫీసర్ ని నియమించింది అన్నారు. ఆఫీసర్లను మేనే చేయటం కార్పొరేట్ కంపెనీలకు వెన్నతో పెట్టిన విద్య అన్నారు. విత్తనాలు మొలకెత్తడం, పూత రావటం, కాపురావటం మొత్తం ప్రక్రియ హామీ ఉండాలన్నారు. ఈ బిల్లులో అటువంటి హామీలు లేవన్నారు. ఆచార్య రంగ కిసాన్ సంస్థ ప్రధాన కార్యదర్శి చుంచు శేషయ్య మాట్లాడుతూ బ్రాండెడ్ కంపెనీ విత్తనాలను వాడాలని నిబంధన ప్రమాదకరమైందన్నారు. దేశంలోనూ, రాష్ట్రంలోనూ సాంప్రదాయ విత్తనాల భద్రపరిచి వాడుకునే సాంప్రదాయ ప్రక్రియ ఉన్నదన్నారు. బ్రాండెడ్ విత్తనాలే వాడాలని నిబంధన వల్ల మొత్తం రైతాంగం అన్ని రకాల పంటలకు బ్రాండెడ్ కంపెనీల విత్తనాలను తీసుకొచ్చి వాడాల్సిన పరిస్థితి తప్పనిసరి అవుతుందన్నారు. ఇది విదేశీ, స్వదేశీ కార్పొరేట్ కంపెనీలకు ప్రయోజనం తప్ప దేశీయ రైతాంగానికి ఎటువంటి ప్రయోజనం లేదన్నారు. జన్యు మార్పిడి పేరుతో, నూతన వంగడాల పేరుతో, అధిక ధరలకు అమ్మే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఇది రైతాంగానికి పెను భారంగా మారుతుంది అన్నారు. ఇంత ఖర్చు చేసిన దిగుబడి వస్తుందన్న హామీ లేదన్నారు. దేశీయ రైతాంగ ప్రయోజనాలను దెబ్బతీసే, ఆత్మహత్యలకు దారి తీసే రెండు ముసాయిదా బిల్లులను తీవ్రంగా వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు.

## సమ సమాజ అభివృద్ధికి కృషి చేసిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

### ఎమ్మెల్యే ఇంటూరి



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, డిసెంబర్ 6)

సమ సమాజ స్థాపనకు పేదవర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి చేసిన వ్యక్తి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కొనియాడారు. కందుకూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ చేసిన కృషిని కొనియాడారు. సమాజంలో వెనుకబడ్డ వారికి కూడా హక్కులు ఉంటాయని, వాటి ద్వారానే రాజ్యాధికారం పొందవచ్చని అంబేద్కర్ భావించి, రాజ్యాంగ రూపకల్పనకు శ్రీకారం చుట్టారని అన్నారు. ఫలితంగానే నేడు రిజర్వేషన్ ఫలాలు పొందుతున్నారని తెలిపారు. ఆ సేవలకు గుర్తుగానే ప్రతి గ్రామంలో అంబేద్కర్ విగ్రహాలను ఏర్పాటు చేసి, ఇప్పటికీ ఆయనను దేవుడిగా కొలుస్తున్నారని అన్నారు. అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చే విధంగా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పథకాలు అమలు చేస్తున్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు స్పష్టం చేశారు. సమాజంలో ప్రతి ఒక్కరు అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, చిలకపాటి మధుబాబు, చదలవాడ కొండయ్య, బెజవాడ ప్రసాద్, రాయపాటి శ్రీనివాసరావు, షేక్ రఫీ, గోచిపాతల మోషే, పులి నాగరాజు, రెబ్బవరపు మాల్యాద్రి, కోటపూరి శ్రీనివాసరావు, సుదర్శి శ్యామ్ ప్రసాద్, చనమాల శ్రీధర్, పాలేటి కోటేశ్వరరావు, డిసిహెచ్ మాలకొండయ్య, షేక్ రూబీ, షేక్ సలాం, ముచ్చు శ్రీనివాసరావు, షేక్ అహమద్ బాషా, చుండూరి శ్రీను, దార్ల శ్రీను, గేరా నరేష్, లెనిన్, సవిడిబోయిన కృష్ణ, గుమ్మ శివ, ఉమ్మనేని సుబ్బారావు, షేక్ రూబీ, చంటి, షేక్ మూస, ఇతర నాయకులు పాల్గొన్నారు.



## శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మందుల పంపిణీ

### 10 మంది ఆపరేషన్‌కు ఎంపిక, 70 మందికి మందులు పంపిణి

(షణ్ముఖ వెలుగు, వినుకొండ, డిసెంబర్ 6)



పట్టణంలోని ప్రభుత్వ చీఫ్ విప్ వారి కార్యాలయం నందు పెదకాకాని శంకర్ కంటి ఆసుపత్రి, శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ఉచిత కంటి పరీక్షా శిబిరం నిర్వహించి, ఆపరేషన్ చేయించుకున్న వారికి మందులు, కళ్ళజోళ్లు పంపిణీ చేశారు. పరీక్షించి వారిలో 10 మందికి కంటి ఆపరేషన్లు అవసరమని వైద్యులు గుర్తించారు. ఆపరేషన్ చేయించుకున్న వారికి 70 మందికి ఉచితంగా మందులు, కళ్ళజోళ్లను పంపిణీ చేశారు. తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. శివశక్తి ఫౌండేషన్ ద్వారా జీవి ఆంజనేయులు- లీలావతి దంపతులు అందిస్తున్న సేవ కార్యక్రమం పట్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది దర్శి వెంకటేశ్వరరావు, దిలీప్, హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.



## మెగా లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కారమయ్యే దానికి కృషి చేయాలి





(షణ్ముఖ వెలుగు, కందుకూరు, డిసెంబర్ 6)

కందుకూరు బార్ అసోసియేషన్ న్యాయవాదులు, పోలీసులతో సమావేశమైన సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సెల్ అథారిటీ చైర్మన్ ఎం శోభ ఈ నెల 13న జరగనున్న జాతీయ మెగా లోక్ అదాలత్‌లో రాజీ పడదగిన సివిల్, క్రిమినల్ కేసులతో పాటుగా బ్యాంకు, మున్సిపాలిటీ, రెవెన్యూ కు సంబంధించిన కేసులను ఎక్కువగా పరిష్కారమయ్యేందుకు కృషి చేయాలని శనివారం కందుకూర్ సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సెల్ అథారిటీ చైర్మన్ ఎం శోభ కందుకూరు బార్ అసోసియేషన్ న్యాయవాదులు , డివిజన్ పోలీసులతో సమావేశమై చర్చించారు. భారత అత్యున్నత న్యాయస్థానం రాజీమార్గంలో కేసులను పరిష్కరించుకోవటాన్ని రాజమార్గంగానే పరిగణిస్తుందని కక్షిదారులకు ఈ విషయాలను తెలియపరచి వివాదాలు పరిష్కరించుకోటానికి న్యాయవాదులు పోలీసులు తగిన కృషి చేయాలని అన్నారు. సివిల్ ధావాలతో పాటు క్రిమినల్ కేసులు కూడా రాజీ పడవచ్చు. అడిషనల్ మున్సిప్ మెజిస్ట్రేట్ నిఖిల్‌రెడ్డి మాట్లాడుతూ సివిల్ దావాలతో పాటు ఇరు పార్టీలు రాజీపడే క్రిమినల్ కేసులను కూడా ఈ లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవచ్చన్నారు. కేసులను ఎంత త్వరగా పరిష్కరించుకుంటే కక్షిదారులకు అంత ఉపశమనమన్నారు. ఈ సమావేశంలో గుడ్లూరు, కందుకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు అందరూ పాల్గొన్నారు. బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వి శ్రీధర్ నాయుడు, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ బెజవాడ కృష్ణయ్య, న్యాయవాదులు టీ తిరుమలరావు, బివి మురళీకృష్ణ, బి సాయి శంకర్, ఎస్ పవన్ కుమార్, ఎస్కె సంషుద్దీన్, ఏవి సుబ్బరామయ్య, వై ఎలమందరావు, పి సంపత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

షణ్ముఖ
వెలుగు
ePaper
www.shanmukhavelugu.com



# లక్ష్మీనరసింహుడి సేవలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

## అన్నప్రసాదం, క్యూలైన్లలో తనిఖీలు - సౌకర్యాలపై భక్తులతో మాటామంతి





(షణ్ముఖ వెలుగు, కందుకూరు, డిసెంబర్ 6)
వలేటివారిపాలెం మండలం మాలకొండపై వెలసిన శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహస్వామిని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు శనివారం దర్శించుకున్నారు. నియోజకవర్గ ప్రజలను చల్లగా చూడాలంటూ స్వామి, అమ్మవార్లకు ప్రత్యేకపూజలు చేశారు. అంతకుముందు పండితులు, అధికారులు నాగేశ్వరరావు కి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ప్రధానంగా అన్నప్రసాదం తయారీ కేంద్రాన్ని ఎమ్మెల్యే తనిఖీ చేసి పదార్థాల నాణ్యత పరిశీలించారు. రుచి, శుచిగా ఉండేలా పదార్థాలు తయారు చేయాలని, వచ్చిన భక్తులందరికీ అన్న ప్రసాదం అందేలా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు పదేపదే సూచించారు. అన్న ప్రసాద విషయంలో భక్తుల నుంచి ఫిర్యాదులు వస్తే ఊరుకునేది లేదని సుతిమెత్తగా హెచ్చరించారు. క్యూలైన్లో భక్తులతో ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ, మాలకొండపై ఏర్పాట్లు ఎలా ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. భక్తుల రద్దీకి తగ్గట్లుగా దర్శన ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఇంకా కొండపై పలు ప్రాంతాలను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో చంద్రశేఖర్,







నేటివారిపల్లి మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం, పార్టీ నాయకులు కాకుమాని హర్ష, ప్రగడ శ్రీనివాసులు, కామినేని అశోక్, ప్రగడ మోహన్, ఆలయ సిబ్బంది, ఇతరులు పాల్గొన్నారు.



# సచివాలయాన్ని తనిఖీ చేసిన ఎమ్మెల్యే నాగేశ్వరరావు



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, డిసెంబర్ 6)
లింగసముద్రం మండలం మొగిలిచర్ల గ్రామ సచివాలయాన్ని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలించి, సిబ్బంది డ్యూటీలను అడిగి తెలుసుకున్నారు. సచివాలయానికి వచ్చిన అర్జీలు, వాటి వివరాలను పరిశీలించారు. సచివాలయ సిబ్బంది, ప్రజలకు జవాబుదారీగా పనిచేయాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు వారికి సూచించారు. పనుల కోసం ప్రజలను పదేపదే తిప్పుకోకుండా, వాటి పరిష్కారాల గురించి బాధ్యతగా పనిచేయాలని అన్నారు. సిబ్బంది నిర్లక్ష్యంపై ప్రజల నుంచి చిన్న ఫిర్యాదు వచ్చినా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇంకా సచివాలయ పరిధిలో అమలవుతున్న పథకాలు, పెండింగ్ అర్జీల పై సిబ్బందితో చర్చించారు.

# అటల్ సంకల్ప్ -మోడీ సిద్ధి యాత్రను జయప్రదం చేయండి

## బిజెపి రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, డిసెంబర్ 6)
మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి పురస్కరించుకొని ఈ నెల 11 నుంచి 25 వరకూ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టనున్న అటల్ సంకల్ప్ -మోడీ సిద్ధి యాత్ర ఈ నెల 15 న ప్రకాశం జిల్లాలో జరగనుందని ఏపి రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా జరుగు యాత్రను విజయవంతం చేయాలని ఆయన కోరారు. అటల్ బిహారీ వాజ్‌పేయి



గారు భారత రాజకీయాల్లో దూరదృష్టి, సమన్వయభావానికి ప్రతీకని, ఆయన కలలు కన్న సుజలాం,సుఫలాం భారత్.. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో సాకారమవుతుందని అన్నారు. ఈ సందేశాన్ని ప్రజలకు చేరవేయడానికి, బీజేపీ పాలనలో అమలు అవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికి తీసుకెళ్లేందుకు ఈ యాత్ర ఎంతో కీలకం అని పేర్కొన్నారు. ప్రకాశం జిల్లాలో జరగనున్న కార్యక్రమంలో పార్టీ నేతలు, కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో స్వచ్ఛందంగా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామాల నుంచి పట్టణాల దాకా ప్రజల్లో ప్రజాస్వామ్య చైతన్యాన్ని పెంపొందించేందుకు, కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న జనహిత కార్యాచరణను ప్రజలకు చేరవేయడమే ఈ యాత్ర లక్ష్యమని రామచంద్రారెడ్డి తెలిపారు. ఈ యాత్రలో భాగంగా పాదయాత్రలు, ప్రజా సమావేశాలు, ఇంటింటి ప్రచారం, అటల్ జీ జీవితచరిత్ర, మోడీ ప్రభుత్వ ఆవిష్కరణలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఏపి రాష్ట్ర బిజెపి మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి తెలిపారు.



# మాజీ ఎమ్మెల్యే విజయమ్మను సన్మానించిన బద్వేల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ సుప్రజా నాగేంద్ర

(షణ్ముఖ వెలుగు, బద్వేల్, డిసెంబర్ 6)
మార్కెట్ యార్డ్ ప్రమాణ స్వీకారోత్సవాన్ని దిగ్విజయం చేసిన బద్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ రితేష్ రెడ్డి గారికి బద్వేల్ మాజీ శాసనసభ సభ్యురాలు కే విజయమ్మని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. నియోజకవర్గ రైతులకు ఉపయోగకరంగా పనిచేయవలెనని దానికి మీకు ఎలాంటి సహాయ సహకారాలు అయినా తాను అందిస్తానని ఆమె తెలిపారు. పోరుమామిళ్ల ఉప మార్కెట్ గురించి కూడా చర్చించడం జరిగింది. ఏఎంసీ చైర్మన్ సుప్రజా నాగేంద్ర మాట్లాడుతూ మార్కెట్ యార్డ్ ద్వారా నియోజకవర్గ రైతులకు సహాయపడడానికి తన శక్తివంచన లేకుండా కృషి చేస్తారని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల బిజెపి మండల అధ్యక్షుడు నారిసెట్టి నాగేంద్ర, అసెంబ్లీ కో కన్వీనర్ పల్లెంశెట్టి పందరి, మండల కార్యదర్శి మోహన్‌రెడ్డి, రాష్ట్ర ఓబిసి నాయకులు నారోజు రమణాచారి, ఏఎంసి డైరెక్టర్ చిన్ని సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

# మేదరమెట్లపాలెం పంచాయతీ కార్యాలయ నిర్మాణానికి శంకుస్థాపన

## కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

## పల్లెల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామన్న ఎమ్మెల్యే







(షణ్ముఖ వెలుగు, కందుకూరు, డిసెంబర్ 6)
లింగసముద్రం మండలం మేదరమెట్లపాలెం గ్రామంలో కొత్తగా నిర్మించబోయే పంచాయితీ కార్యాలయ భవనానికి కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శనివారం శంకుస్థాపన చేశారు. రూ.32 లక్షల రూపాయల ఉపాధి హామీ పథకం నిధులతో ఈ పంచాయతీ భవనాన్ని నిర్మిస్తున్నారు. కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కి గ్రామస్తులు, అధికారులు ముందుగా ఘనస్వాగతం పలికారు. నాగేశ్వరావు గారు మొదటి ఇటుక పేర్చి, కొబ్బరికాయ కొట్టి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో పల్లె సీమల్లో అభివృద్ధి జోరుగా సాగుతుందని చెప్పారు. గత వైసిపి హయాంలో గ్రామాల పరిస్థితి దారుణంగా ఉండేదని, కనీసం తట్ట మట్టి కూడా పోసిన పాపాన పోలేదని ఎమ్మెల్యే విమర్శించారు. వీధిలైట్లు మార్చడానికి కూడా డబ్బులు లేనివిధంగా, పంచాయతీ ఖాతాలు నిధులన్నీ పక్కదారి మళ్ళించారని విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో 15వ ఆర్థిక సంఘం నిధులను నేరుగా పంచాయతీలకు విడుదల చేయగా, గ్రామాల్లో సిసి రోడ్లు, సైడ్ కాలువల నిర్మాణం, ఇతర అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. ఈ 17 నెలల కాలంలో ప్రతి మండలంలో మూడు కోట్ల రూపాయల విలువైన సిసి రోడ్లు నిర్మాణం పూర్తి చేసుకున్నాయని, మండలానికి తాగునీరు మరో రెండు కోట్లు చొప్పున నిధులు విడుదలయ్యాయని ఎమ్మెల్యే నాగేశ్వరావు తెలిపారు. పంచాయతీలకు వస్తున్న నిధులలో, ప్రతి పైసా ప్రజలకు ఉపయోగపడేలా ఖర్చు చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కట్ట శ్రీనివాస్ పంచాయతి రా డి ఈ చంద్రమౌళి, ఎన్ఆర్జిఎస్ ఇన్చార్జి ఏపిడి బాబురావు పంచాయతీరాజ్ ఏఈ శ్రీరామ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు కూరపాటి భాస్కరరావు, గ్రామ సర్పంచ్ మాధవి, పార్టీ నాయకులు శ్రీనివాసులు, గొర్రెపాటి మల్లికార్జున షేక్ మౌలాలి పొంతగాని ఆదిశేషయ్య, యం. వెంకటేశ్వర్లు, షేక్ మస్తాన్ భాష, షేక్ ఖాజావలి చిట్టాపత్తిన సోమయ్య, మర్లపాటి ప్రసాద్ రావు, గనిపినేని వినీత్, సోంపల్లి మనోహర్, మద్దెల రామారావు, గొర్రెపాటి సాంబయ్య, సయ్యద్ నాయబ్ రసూల్, షేక్ రఫీ, కరిముల్లా, గొల్లపల్లి వెంకటేశ్వర్లు, కంకణాల సుబ్బు నాయుడు గాలంకి ప్రసాద్, నాగేశ్వరరావు అల్లం సుబ్బారావు, బాసం ప్రసాద్, కూటమి పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవలు అందించిన కందుకూరు టౌన్ హోంగార్డులను సన్మానించిన జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల





(షణ్ముఖ వెలుగు, కందుకూరు, డిసెంబర్ 6)
హోంగార్డ్స్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా నెల్లూరులోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు జరిగిన పరేడ్ కార్యక్రమంలో విధులలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను కందుకూరు పట్టణ పోలీస్ స్టేషన్‌లో పనిచేసే షేక్ నజీర్ హుస్సేన్ మరియు ఎదురూరి చెన్నకేశవాచారి లను జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల మెమొంటోలతో సత్కరించారు. ఈ సందర్భంగా కందుకూరు పోలీస్ అధికారులు, పట్టణ ప్రజలు వారిని అభినందించారు.

# స్టడీ మెటీరియల్ అందజేయడం అభినందనీయం ఎంఈఓ 2 రామిరెడ్డి





(షణ్ముఖ వెలుగు, వెలిగండ్ల, డిసెంబర్ 6)
విద్యార్థులు కష్టపడి చదివి స్కూలుకు, మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఎంఈఓ2 రామిరెడ్డి అన్నారు. శనివారం ఇమ్మడి చెరువు జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎం శ్రీనివాసరావు అధ్యక్షతన స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమం స్వయంకృషి సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్ ఆధ్వర్యంలో షేక్ సుభాని ఆర్థిక సహాయంతో 10వ తరగతి విద్యార్థినిలకు స్టడీ మెటీరియల్ అందజేయడం ఎంతో గొప్ప విషయమని ఎంఈఓ 2 రామిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ రామిరెడ్డి మాట్లాడుతూ నాయబ్ రసూల్ స్వయంకృషి సేవా సంస్థను స్థాపించి విద్యార్థుల సంక్షేమం కోసం విద్యాభివృద్ధికి సహాయం చేయడం ఎంతో గొప్ప విషయమని అన్నారు. దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందని వారు ఉత్తమ పౌరులుగా తయారై దేశ అభివృద్ధికి పాటుపడాలన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి 10 పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు . స్వయం కృషి సేవాసంస్థ అధ్యక్షులు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించి ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాల న్నారు. స్వయంకృషి సేవా సంస్థ ఆధ్వర్యంలో బాల్య వివాహాలు, బాలల హక్కులపై అవగాహన కల్పించడం వాతావరణ కాలుష్యాన్ని, తగ్గించేందుకు మొక్కలు నాటడం, ప్లాస్టిక్ పై అవగాహన కల్పించడం, వంటికార్యక్రమాలు నిర్వహిస్తున్న డాక్టర్ షేక్ నాయబ్ రసూల్‌ని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు , సంస్థ సభ్యులు షేక్ రషీద్ భాష ,షేక్ అలీమ్ ,షేక్ రహీం, షేక్ హర్షద్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# నారాయణస్వామి వారి దేవస్థానంలో ధ్యానమందిరం



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, డిసెంబర్ 6)
సిఎస్‌పురం మండలం కోవిలంపాడు పంచాయతీ, మిట్టపాలెం గ్రామంలో వేంచేసియున్న నారాయణ స్వామి వారి దేవస్థానములో ధ్యానమందిరం (అన్నదాన శాల) నిర్మించుటకు మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, దేవాదయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సహకారముతో సి.జి.యఫ్ నిధులు రూ.83,33,000 మంజూరయ్యాయి. మొత్తము ఎస్టిమేటేడ్ వాల్యు రూ.1,25,00,000లు కాగా మ్యాచింగ్ కాంట్రిబ్యూషన్ రూ.41,67,000లు ఆలయం వారు చెల్లించగా సి.జి.యఫ్ నిధులు రూ.83,33,000 మంజూరయ్యాయి. ఈ సందర్భంగా కనిగిరి ఎమ్మెల్యే సదరు ఉత్తర్వుల కాపీని ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీగిరిరాజు నరసింహబాబుకి, వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్నఆదినారాయణకి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పని త్వరగా పూర్తి చేయాలని, నాణ్యతలో ఎటువంటి తారతమ్యాలు లేకుండా చూడాలని ఆదేశించారు.

## సెపక్తక్రా ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడిగా జి శ్రీనివాస్ ఏకగ్రీవం




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 6) ఆంధ్రప్రదేశ్ సెపక్తక్రా అసోసియేషన్ గౌరవ కార్యదర్శి జి శ్రీనివాస్‌ను ఢిల్లీలో నిర్వహించిన అత్యవసర సమావేశంలో సెపక్తక్రా ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా అధ్యక్షులు యనమల సురేష్, జిల్లా కార్యదర్శి డి రవి ప్రసాద్, కోచ్ బి శ్రీనివాసులు తమ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. జి శ్రీనివాస్ నాయకత్వంలో భారతదేశంలో సెపక్తక్రా క్రీడ మరింత అభివృద్ధి చెందుతుందనే నమ్మకాన్ని వారు వ్యక్తం చేశారు.

## వారి నుండి నాకు ప్రాణ హాని ఉంది చివుకుల సుదర్శన్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 6) ఆ ఇద్దరి నుండి తనకు ప్రాణహాని ఉందని చివుకుల సుదర్శన్ పేర్కొన్నారు. ఒంగోలులోని పరమేశ్వర ఫర్నిచర్ మాల్ లో శనివారం సుదర్శన్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చివుకుల గోపాలకృష్ణ పేరిట పేర్నమెట్ట సర్వేనెంబర్ 148/2లో ఎగర 80 సెంట్లు భూమి ఉందన్నారు. ఒక దళిత నేత, మరో రాజకీయ నాయకుడు ఆ భూమిపై ఫేక్ డాక్యుమెంట్లు సృష్టించి తమను బ్లాక్ మెయిల్ చేస్తున్నారని, బెదిరిస్తున్నారని ఆరోపించారు. ప్రజా వేదిక ద్వారా అధికారులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో భూమికి సంబంధించి డాక్యుమెంట్లు తమ వద్ద ఉన్నవి తెస్తానని, అలాగే వారి వద్ద ఉన్నవి కూడా తీసుకురావాలని, ఎవరి వద్ద ఉన్నవి ఒరిజినల్ అని తెలిస్తే వారికి భూమి అప్పగించి వెళ్ళాలని ఛాలెంజ్ విసిరారు. వారి నుండి తనకు ప్రాణహాని ఉందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తనకు న్యాయం చేయాలని, ఇరువురు భూ కబ్జాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## మార్కాపురం జిల్లాతో పశ్చిమ ప్రకాశం అభివృద్ధి

(షణ్ముఖ వెలుగు, పొదిలి, డిసెంబర్ 6) వెనుకబడ్డ పశ్చిమ ప్రకాశం అభివృద్ధి మార్కాపురం జిల్లాతోనే సాధ్యమవుతుందని, తదనుగుణంగా మార్కాపురం జిల్లా ప్రకటించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు ఈ



ప్రాంత ప్రజానీకం రుణపడి ఉంటారని టిడిపి నేతలు తెలిపారు. శనివారం మండలంలోని కంభాలపాడు గ్రామంలో తెలుగురైతు రాష్ట్ర కార్యదర్శి ఆవులూరి యలమంద ఆధ్వర్యంలో సిఎం చంద్రబాబునాయుడు, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పొదిలి ఏఎంసీ ఛైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంసా, మండలపార్టీ అధ్యక్షులు దోర్నాల అంజిరెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మొహమ్మద్, మాదాలవారిపాలెం సొసైటీ ఛైర్మన్ యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మాజీ శివాలయం ఛైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ బాషా, నాయకులు తానికొండ వెంకట్రావు, మాజీ వార్డు సభ్యులు జ్యోతి మల్లికార్జున, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## బద్వేల్ వ్యవసాయ శాఖ పరిశోధన కేంద్రాన్ని సందర్శించిన మార్కెట్ యార్డ్ ఛైర్మన్ నారిశెట్టి సుప్రజ



(షణ్ముఖ వెలుగు, బద్వేల్, డిసెంబర్ 6) బద్వేల్ నియోజకవర్గము లోని వ్యవసాయ శాఖ కి సంబందించిన ఎరువులు ,విత్తనాలు ,పురుగుమందుల పరిశోధన కేంద్రమును పరిశీలించి రైతన్నలకు నాణ్యమైన విత్తనాలు , ఎరువుల వాడకాన్ని అందుబాటులో ఉండే విధంగా కృషి చేయాలని , రైతు శ్రేయస్సు కోసం ఉపయోగపడే విధంగా ఉండాలని , ల్యాబ్ కి సంబందించిన ఏమైనా సమస్యలు ఉంటే వ్యవసాయ శాఖా అధికారులకు, మంత్రి అచ్చెంనాయుడు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తామని మార్కెట్ యార్డ్ ఛైర్మన్ సుప్రజ తెలియజేశారు.

# చీమకుర్తిలో సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్ పర్యటన



**సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువలు, స్మశాన వాటిక ప్రహరీ గోడలు వంటి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**
**అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని అంబేద్కర్ నగర్లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే**
**గత ప్రభుత్వ వైఫల్యంతో మరుగున పడ్డ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రూ.1.07 కోట్లతో ఆధునికీకరించి ప్రారంభించిన ఎమ్మెల్యే**
**కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం**
**ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్**



(షణ్ముఖ వెలుగు, సంతనూతలపాడు, డిసెంబర్ 6) సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్ శనివారం చీమకుర్తిలో పర్యటించారు. పట్టణ పరిధిలో1.40 కోట్ల రూపాయల విలువైన సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువలు, స్మశాన వాటిక ప్రహరీ గోడ వంటి అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని అంబేద్కర్ నగర్లోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం గత ప్రభుత్వ వైఫల్యం వలన మరుగున పడిన ఎస్సీ కాలనీ బిఎస్ఎన్ఎల్ టవర్ వెనుక గల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 1.07 కోట్ల రూపాయలతో ఆధునీకరించి ఆస్పత్రిని ప్రారంభించి పేదలకు వైద్య సదుపాయాలను అందుబాటులోకి తీసుకొని వచ్చారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ గతంలో 2014 తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ సమయంలో నియోజకవర్గ ఇన్చార్జిగా పనిచేసినప్పుడు నిత్యం రోడ్డు ప్రమాదాలతో ఉన్న ఒంగోలు - కర్నూలు రోడ్డుకు చీమకుర్తి బైపాస్ ను ప్రతిపాదించి బైపాస్ రోడ్డు వేయించిన ఘనత తెలుగుదేశం పార్టీకి దక్కుతుందని, 70 లక్షల రూపాయలతో కొత్తగా తాగునీటికి ప్రతిపాదనలు చేశామని, 18 నెలల వ్యవధిలోనే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశామని, రానున్న రోజుల్లో కూటమి ప్రభుత్వంమరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ఏం సి చైర్మన్ మన్నం రాజేశ్వరి ప్రసాద్, చీమకుర్తి మున్సిపల్ కమిషనర్ వై.రామకృష్ణయ్య, మండల తాసిల్దార్ ఆర్ బ్రహ్మయ్య, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముప్పూరి చలమయ్య, తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు గొల్లపూడి రమాదేవి ,గోరంట్ల అంజని, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కాట్రగడ్డ రమణయ్య, యడ్లపల్లి రాంబ్రహ్మం, రావి పాటి రాంబాబు, చీమకుర్తి విశాల పరపతి సొసైటీ చైర్మన్ పూనాటి వెంకట్రావు, గొల్లపూడి కోటేశ్వరరావు, కందిమల్ల గంగారావు, సూరంపల్లి హనుమంతరావు, సంతనూతలపాడు తెలుగు యువత అధ్యక్షులు గొల్లపూడి శ్రీనివాసరావు,చీమకుర్తి పట్టణ తెలుగు యువత అధ్యక్షులు గుడిపూడి అనిల్, రామినేని యోగయ్య , తెలుగు మహిళా అధ్యక్షురాలు తోపురు సుజాత చీమకుర్తి పట్టణ జనసేన పార్టీ అధ్యక్షులు తాతినేని శ్రీరామ్, జనసేన పార్టీ నాయకులు పోకూరి రామకృష్ణారెడ్డి, ముత్యాల సురేష్ బిజెపి నాయకులు శంకర్రావు, ఇంకా మెప్మా సిబ్బంది, మెప్మా ఆర్పీలు, డ్వాక్రా మహిళలు, పట్టణ తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.













# పలు కేసులలో ముద్దాయిలు అరెస్టు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**చీమకుర్తి సీఐ డి ప్రసాద్**
**ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన సరికొత్త సైబర్ నేరం**
**ముసలివాళ్లు, చదువు రానివాళ్లే అతని టార్గెట్**
**సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో ముద్దాయిలను అరెస్టు చేసిన చీమకుర్తి పోలీసులు**




(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, డిసెంబర్ 6) మరో కొత్త రకం సైబర్ నేరం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఓ ఆకతాయి వృద్ధులను, చదువు లేని వాళ్ళని ఎంచుకొని వారి అకౌంట్లో ఖాళీ చేసేస్తున్నాడు. వివరాల్లోకి వెళితే ప్రకాశం జిల్లా చీమకుర్తి మండలం బక్కిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన వీరపల్లి వెంకటసుబ్బయ్య బ్యాంక్ అకౌంట్ నుండి రూ.5,21,000లు మాయమవడంతో చీమకుర్తి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, సిఐ డి ప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. ఈ దర్యాప్తులో ఆశ్చర్యకరమైన సంఘటనలు వెలుగులోకి వచ్చాయి. నవంబర్ నెల 4వ తేదీన ముద్దాయి ఆదిపూడి వెంకట శేషయ్య బాధితుని వద్ద తమ బంధువులకు ఫోన్ చేసుకొని ఇస్తానని బాధితుని ఫోన్ తీసుకొని సిమ్ కార్డ్ మార్చి, బాధితుని ఫోన్లో కాల్ డైవర్షన్ యాక్టివ్ చేసి మరలా బాధితునికి అనుమానం రాకుండా తన ఫోన్ ఇచ్చేశాడు. ముద్దాయి ఓటిపిల ద్వారా పలు యూపీఐ యాప్ ల సహాయంతో పలు బెట్టింగ్ యాప్ లకు బాధితుని బ్యాంకు ఖాతా నుండి 5,21,000 నగదును బదిలీ చేసినట్లు తెలుస్తుంది. ముద్దాయి గతంలో కూడా పలుచోట్ల ఇటువంటి నేరాలకు పాల్పడినట్లు సమాచారం. గతంలో చేసిన మోసాల తాలూకా నగదు చిన్న చిన్నవి అవడంతో ఎక్కడ కేసులు నమోదు కాలేదు. వెంటనే చీమకుర్తి సీఐ డీ ప్రసాద్ రంగంలోకి దిగి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి చీమకుర్తి మండలం దేవరపాలెం ఎస్టీ కాలనీలో తన బంధువుల ఇంటికి వచ్చిన ముద్దాయిని అరెస్టు చేసి కేసు నమోదు చేసి విచారిస్తున్నారు. బంగారం దుకాణాల్లో నకిలీ బంగారం తాకట్టు పెట్టి డబ్బులు తీసుకొని షాపు యజమానులను బురిడీ కొట్టించిన వుదంతం చీమకుర్తిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మూడు నెలల క్రితం నెల్లూరు జిల్లా జలదంకి మండలం కడియాల నాగేశ్వరరావు అనే వ్యక్తి చీమకుర్తి మెయిన్ రోడ్ లోనీ ధనలక్ష్మి జువెలరీ షాప్ లో తమ బంధువులకు ఆరోగ్యం బాగాలేదని నకిలీ బ్రాస్ లైట్ తాకట్టుపెట్టి డబ్బులు తీసుకొని అక్కడినుంచి వెళ్లిపోయాడు. ఆలస్యంగా గ్రహించిన షాపు యజమాని సాయి భరత్ చీమకుర్తి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సీసీ ఫుటేజీ, సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో డిసెంబర్ ఆరో తారీకు మధ్యాహ్న సమయంలో చీమకుర్తి ఈస్ట్ బైపాస్ లో నిందితుడిని అదుపులోకి తీసుకొని, ఐదు లక్షల 40 వేల రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో సీఐ డి ప్రసాద్ మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, థర్డ్ పార్టీ యాప్స్ తమ మొబైల్ ఫోన్లో ఇన్‌స్టాల్ చేయకూడదని, అపరిచితులకు ఫోన్ చేసి అడిగితే ఓటీపీలు చెప్పరాదని, తమ క్రెడిట్ కార్డు, డెబిట్ కార్డుల వివరాలను అపరిచిత వ్యక్తులు ఎవరితో కూడా షేర్ చేయకూడదని తెలియజేశారు.

## ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, నవంబర్ 6) ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ స్వతంత్ర భారతదేశంలో సామాజిక న్యాయం, సమానత్వం కోసం పాటుపడిన గొప్ప వ్యక్తి అని అన్నారు. ఆయన అణగారిన కులాల హక్కుల కోసం పోరాటం చేశాడని, అంటరానితనం కుల నిర్మూలన కోసం కృషిచేసిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఆయన అందించిన సేవలను పోరాటాలను యువత స్ఫూర్తిగా తీసుకొని సమసమాజ స్థాపనకు కృషి చేయాలని దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు,పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ మెంబర్ కుక్కమూడి ప్రసాద్ అన్నారు. శనివారం మాచర్ల పట్టణంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పార్క్ నందు కుక్కమూడి ప్రసాద్ అధ్యక్షతన, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దళిత బహుజన భీమ్సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్,అని ఆయన అందరి కోసం రాజ్యాంగాన్ని రచించాడని తెలియజేస్తూ ఆయన సేవలను కొనియాడారు. దళిత సీనియర్ నాయకుడు కర్రా చిన రంగయ్య మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అణగారిన కులాల కోసం రిజర్వేషన్లు రాజ్యాంగంలో పొందుపరచడం జరిగిందని, ఆయన పేద కుటుంబంలో జన్మించి ప్రపంచ మేధావిగా ఎదిగారన్నారు. శ్రీ వీరబ్రహ్మేంద్ర జాతీయ ప్రజా హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు గురజాల అప్పారావు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించటం గర్వంగా ఉందని అంబేద్కర్ ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. రజక వృత్తిదారుల సంఘం మాచర్ల నియోజకవర్గం కార్యదర్శి బొడ్డుపల్లి ఈశ్వరయ్య మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించిన రిజర్వేషన్ ఫలాలు అందరికీ అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడక తెలుగుదేశం పార్టీ మాజీ ఎంపీటీసీ పరిమళ పరిమళ రాజారావు ఎంసిపిఐయు నాయకులు గాలయ్య, కిన్నెర, అచ్చయ్య, దళిత మహిళా నాయకురాళ్లు కడియం శారమ్మ, తదితరులు పాల్గొన్నారు.



# మహోన్నత భారతీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్

## వర్ధంతి కార్యక్రమంలో కొనియాడిన వైసీపీ నాయకులు





(షణ్ముఖ వెలుగు, కందుకూరు, డిసెంబర్ 6)
లౌకిక, సామ్యవాద, ప్రజాస్వామ్య రాజ్యాంగ రూపకర్త, మానవతావాది, న్యాయకోవిధులు, సామాజిక ఆధునిక భారత ఆవిష్కర్త డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మహోన్నత భారతీయుడు అని స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన వర్ధంతి సభ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కొనియాడారు. భారత రత్న అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్ఆర్సిపి నాయకులు మాట్లాడుతూ సామాజిక, రాజకీయ, ఆర్థిక రంగాలలో ఆధునిక భారతాన్ని సమర్థవంతంగా నడిపే రాజ్యాంగాన్ని రూపొందించిన రూపకర్త డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మన నుండి దూరమై 69 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నివాళి కార్యక్రమం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి బుర్రా మధుసూదన యాదవ్ ఆదేశాల మేరకు కార్యాలయంలో నిర్వహించారు. ముందుగా బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కుల, మత, ప్రాంతీయ భేదాలు లేకుండా ప్రజలందరూ ఒక్కటేననే భావంతో భారత రాజ్యాంగాన్ని దేశానికి అందించారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాస్వామ్య లౌకిక రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి కూటమి ప్రభుత్వం రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ ప్రజల మధ్య కుల, మత విభేదాలు సృష్టిస్తున్నారని విమర్శించారు. మహోన్నత మానవతావాది అంబేద్కర్ స్ఫూర్తితో విభేదాలు లేకుండా ప్రజలందరూ అంబేద్కర్ స్ఫూర్తిని స్వీకరించి ఐక్యంగా ఉండాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు చనమాల కోటేశ్వరరావు,జిల్లా జనరల్ సెక్రెటరీ తోకల కొండయ్య, రాష్ట్ర బూత్ కమిటీ జాయింట్ సెక్రెటరీ గణేశం గంగిరెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి ముప్పవరపు కిషోర్, జిల్లా ఇంటలెక్చువల్ వింగ్ అధ్యక్షులు రావులకొల్లు బ్రహ్మానందం, బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు ద్రోణాదుల చైతన్య, మున్సిపల్ సెక్రెటరీ నగల్ల నారయ్య, జిల్లా ఎస్సీ సెల్ నాయకులు గేరా తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## ఎన్ వి ఫిజియోథెరపీ హాస్పిటల్‌ను ప్రారంభించిన మున్సిపల్ కమిషనర్, సిఐ, ఎస్ఐ





(షణ్ముఖ వెలుగు, బద్వేల్, డిసెంబర్ 6)
నెల్లూరు రోడ్డులో నూతనంగ యన్‌వి ఫిజియోథెరపీ అండ్ రిహబ్లిటేషన్ క్లినిక్ సెంటర్ ను శుక్రవారం మున్సిపల్ కమిషనర్ వాకమళ్ల వెంకట నరసింహారెడ్డి, అర్బన్ సీఐ లింగప్ప, అర్బన్ ఎస్సై సత్యనారాయణ చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు, ప్రారంభోత్సవానికి విచ్చేసిన పలువురు అధికారులకు ఫిజియోథెరపీ వైద్యులు డాక్టర్ యం, చంద్రశేఖర్ సాధర్వంగా ఆహ్వానం పలికి శాలవా పూలమాలతో సత్కరించి వారికి ఘన స్వాగతం పలికారు,అనంతరం పలువురు అధికారులు ముందుగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాలు చేపట్టి అనంతరం ఫిజియోథెరపీ ఆస్పత్రిలో పలు రకాల పరికరాలను వారి చేతుల మీదుగా ప్రారంభించారు, అనంతరం వారు మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న జనాభాకు అనుకూలంగా ప్రజలకు అవసరమైన వైద్య చికిత్స నిర్వహించేందుకు ఫిజియోతెరపిస్ట్ బద్వేల్ పట్టణంలో మరొకరు డాక్టర్ ప్రజలకు అందుబాటులో కి రావడం అభినందనీయమన్నారు, గతంలో అన్ని రకాల వ్యాధులకు సంబంధించి ఫిజియోథెరపీ లో పరికరాలు అందుబాటులో కొన్ని లేవని ప్రస్తుతం నెల్లూరు రోడ్డులోని నూతనంగా ప్రారంభోత్సవమైన ఫిజియోథెరపీ హాస్పిటల్లో అన్ని రకాల వ్యాధులకు సంబంధించిన ఫిజియోథెరపీ పరికరాలను అందుబాటులోకి తీసుకురావడం సంతోష్కరమన్నారు,గతంలో కొన్ని కొన్ని పెద్ద సమస్యలకు ఫిజియోథెరపీ చేపించుకోవాలంటే నెల్లూరు, కడప లాంటి నగరాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని అయితే ప్రస్తుత పరిస్థితుల్లో అవసరమైన న్యూరో, ఆర్థో పాటు అన్ని భాగాలకు సంబంధించిన పరికరాలను డాక్టర్ చంద్రశేఖర్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు, పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని వారికి నాణ్యమైన వైద్యం అందించే విధంగా సహకరించాలని వారు సూచించారు, అనంతరం గోపవరం ఎమ్మార్వో త్రిబువన్ రెడ్డి మాట్లాడుతూ బద్వేల్, గోపవరం మండలాల ప్రాంతంలో అనేకమంది నిరుపేద ప్రజలు ఉన్నారని పేద ప్రజలకు మెరుగైన ఫిజియోథెరపీ వైద్య సేవలు అందించే విధంగా కృషి చేయాలన్నారు, హాస్పిటల్ ప్రారంభోత్సవంలో డిప్యూటీ తాసిల్దార్ సత్య, దివ్య హాస్పిటల్ డాక్టర్ క్రాంతికుమార్, ప్రసాద్ దంత వైద్యశాల నిపుణులు డాక్టర్ ప్రసాద్, కృష్ణ దంత వైద్యశాల నిపుణులు డాక్టర్ బి, కృష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్ సాయి కృష్ణ, తోపాటు మార్కెట్ యార్డు డైరెక్టర్ కొలిశెట్టి నాగరాజా మాజీ డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, పబ్బతి సత్యనారాయణ, ఆర్యవైశ్య వర్తక సంఘం మాజీ అధ్యక్షులు కె,వి సుబ్బారావు ఇమ్మడిశెట్టి చంద్రశేఖర్, జెసిపి మహమ్మద్, ముచ్చర్ల వెంకటసుబ్బయ్య, ఏపీయూడబ్ల్యూజే యూనియన్ అధ్యక్షులు భూమిరెడ్డి వెంకటేష్, యర్రం రెడ్డి పెద్ది సుధాకర్ సునీల్ కుమార్ నరసింహ, సుబ్బరాయుడు, ఆర్యవైశ్య వర్తక సంఘం ఉపాధ్యక్షులు యాదాల కృష్ణమూర్తి, దర్శి సుబ్బరాజ, శ్రీకాకుళం వెంకటసుబ్బయ్య, రియల్ ఎస్టేట్ మీడియేటర్ వెంకటసుబ్బయ్య,తో పాటు పలువురు డాక్టర్లు నాయకులు హాస్పటల్ సిబ్బంది, వీఆర్వో ఆదినారాయణ, నారాయణస్వామి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# జనవరి 4 ఛలో వైజాగ్

## కార్మికులకు పిలుపునిచ్చిన అధ్యక్ష కార్యదర్శులు బి. రోశయ్య, షేక్. ఖాజావలి

### సీఐటీయూ అఖిల భారత 18వ మహాసభను జయప్రదం చేయండి

### భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై మా పోరాటం ఆగదు



(షణ్ముఖ వెలుగు కంభం డిసెంబర్ 6)
భవన నిర్మాణ కార్మిక సంఘం (సీఐటీయూ అనుబంధం) కంభం మండలం అధ్యక్షులు బి. రోశయ్య, ప్రధాన కార్యదర్శి షేక్ ఖాజావలి మాట్లాడుతూ, అఖిల భారత స్థాయిలో జరుగనున్న 18వ మహాసభను (2025 డిసెంబర్ 31 నుంచి 2026 జనవరి 4 వరకు)జరుగుతుందని జనవరి 4వ తేదీన వైజాగ్ లో జరిగే సీఐటీయూ అఖిల భారత 18వ మహాసభలో కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఏటా దేశాభివృద్ధికి కీలకంగా నిలుస్తున్న భవన నిర్మాణ కార్మికులు తీవ్రమైన జీవన సమస్యలను ఎదుర్కొంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. లేబర్ కోడ్ల పేరుతో కార్మిక హక్కులను కాలరాస్తుండటం ప్రభుత్వానికి న్యాయమేనా? అని వారు ప్రశ్నించారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వకుండా కార్మికులను తక్కువ కూలీతో శ్రమ దోపిడీ చేయడం ఎంతవరకు సమంజసమని ప్రభుత్వాన్ని నిలదీశారు. కార్మికుల కోసం ఏర్పాటైన సంక్షేమ బోర్డుల నిధులను సక్రమంగా వినియోగించకపోవడం వల్ల వేలాది కుటుంబాలు అన్యాయానికి గురవుతున్నాయని అన్నారు. బిల్డింగ్ కార్మికులకు బోనస్ ఎందుకు ఇవ్వడం లేదు?, ప్రమాదాల్లో మరణించిన కార్మిక కుటుంబాలకు తక్షణ సహాయం ఎందుకు అందడం లేదు? అని ప్రభుత్వాన్ని ఘాటుగా ప్రశ్నించారు. విద్య, వైద్యం ప్రభుత్వ రంగంలో బలోపేతం చేయకుండా ప్రైవేటీకరణ చేస్తే పేద కార్మికులు ఎలా బతకాలని వారు ప్రశ్నించారు. కార్మికుల హామీలు అన్నీ వెంటనే అమలు చేయకపోతే ఉద్యమాలు మరింత ఉధృతంగా ఉంటాయని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో కార్మికుల హక్కుల కోసం జరుగనున్న 18వ మహాసభలో భవన నిర్మాణ కార్మికులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని, తమ సమస్యలను గళమెత్తుతూ, మహాసభను జయప్రదం చేయాలని అధ్యక్షులు బి. రోశయ్య, ప్రధానకార్యదర్శి షేక్ ఖాజావలి కోరారు.
ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి షేక్ అన్వర్ బాషా పాల్గొన్నారు.




## మద్దుకూరి వెంకటేశ్వర్లు కు నివాళులు



(షణ్ముఖ వెలుగు, కంభం, డిసెంబర్ 6)
కంభం మండలం రావిపాడు గ్రామ మాజీ సర్పంచ్ మద్దుకూరి వెంకటేశ్వర్లు గత వారం రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ ఒంగోలు పట్టణంలోని రిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం రోజు అకాల మరణం చెందారు. మద్దుకూరి వెంకటేశ్వర్లు పార్థివ దేహం ను అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు చిట్టెంశెట్టి వెంకటకృష్ణ రావు, ఉపాధ్యక్షులు దాసరి గురుస్వామి, ప్రకాశం జిల్లా యూత్ కన్వీనర్ బోయిళ్ళ రోషన్ బాబు, గాండ్ల సంక్షేమ సంఘం నాయకులు, మాజీ సర్పంచ్ మద్దుకూరి కోటయ్య, చిట్టెంశెట్టి శ్రీనివాసులు, నలబోలు కోటేశ్వరరావు పాల్గొని నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా చిట్టెంశెట్టి వెంకట కృష్ణారావు, దాసరి గురుస్వామి మాట్లాడుతూ మద్దుకూరి వెంకటేశ్వర్లు రావిపాడు గ్రామానికి మంచి సేవలు అందించారని తెలిపారు.

## ఫీల్డ్ అసిస్టెంట్‌లకు సెవెన్ రిజిస్టర్‌ల పై అవగాహన



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, డిసెంబర్ 6)
స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపీడీవో డాక్టర్ పి సుజాత అధ్యక్షతన ఫీల్డ్ అసిస్టెంట్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో అమలు జరుగుతున్న పనులు మీద సమీక్ష సమావేశం నిర్వహించి. గత ఆర్థిక సంవత్సరంలో జరిగిన పనులను సామాజిక పనికి వారు వచ్చే విషయములను గ్రామాల్లో గుర్తిస్తున్న పనులు వివరాలను ఫీల్డ్ అసిస్టెంట్ నుంచి ఎంపీడీవో తెలుసుకున్నారు. ఈనెల 15 లోపు గోకులం షెడ్లు పూర్తి చేయాలని వారికి సూచించారు. సోమవారం నుంచి ప్రతి గ్రామంలో పళ్ళు మొదలుపెట్టాలని తెలిపారు. గ్రామస్థాయిలో నిర్వహించవలసిన సెవెన్ రిజిస్టర్లు జాబ్ కార్డ్స్ అప్డేట్స్ మీద ఫీల్డ్ అసిస్టెంట్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ సుధాకర్, బి రాజేష్, టిఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, డిసెంబర్ 5)
స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తాసిల్దార్ వి పుల్లారావు మాట్లాడుతూ ఆయన రచించిన రాజ్యాంగం అందరికీ ఆదర్శనీయమన్నారు. సమాజంలో అణగారిన పేద వెనకబడిన వర్గాలకు సామూహిక రక్షణ కల్పించిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శివ, విఆర్వోలు, సిబ్బంది పాల్గొన్నారు.

## 13న దేశవ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 6)
ఈ నెల 13న దేశవ్యాప్తంగా నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ భాగంగా ప్రకాశం జిల్లాలోని అన్ని న్యాయస్థానాలలో జాతీయ లోక్ ఆదాలత్ నిర్వహించడం జరుగుతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్ టి రాజ్యలక్ష్మి తెలిపారు. కక్షి దారులకు ఈ విషయం పై పోలీసులు అవగాహన కల్పించి ఎక్కువ సంఖ్యలో వ్యాజ్యాల పరిష్కారానికి సహకరించాలని కోరారు. శనివారం జిల్లా న్యాయస్థానంలో పోలీస్ అధికారులతో నిర్వహించిన కార్యక్రమంలో న్యాయమూర్తి మాట్లాడుతూ రాజీకి అవకాశం ఉన్న క్రిమినల్ కేసులలో రాజీ చేసి కక్షిదార్లకు విలువైన సమయం, ధనాన్ని ఆదా చేయవలసిందిగా కోరారు. అదే విధంగా అన్ని సివిల్ వ్యాజ్యాలను పరిష్కరించుకోవడం ద్వారా కక్షిదారులు కోర్టులో చెల్లించిన ఫీజును తిరిగి పొందవచ్చన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి వచ్చేటువంటి అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగపరచుకోవాలని పోలీసు అధికారులు, సిబ్బంది ఈ విషయంలో సహకరించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా సమస్యల పరిష్కారం కోసం న్యాయమూర్తులు, సభ్యులతో కూడిన బెంచ్‌లు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడవ అదనపు జిల్లా న్యాయమూర్తి టి రాజా వెంకటాద్రి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి షేక్ ఇబ్రహీం షరీఫ్, సబ్ డివిజన్ పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## తప్పు జరిగిందని ఒప్పుకున్నాడు

**పింక్ డైమండ్ అంటూ, పచ్చల హారం అంటూ మాపై నిందలు వేశాడు**
**తప్పు ఎవరు చేసినా శిక్ష తప్పదు**
**చంద్రబాబుకు పేరు వస్తుందని నెపంతోనే మూడు రాజధానులు**
**అమరావతి రాజధాని ఎలా జరుగుతుందో వస్తే చూపిస్తాం**
**నిందలు వద్దు అంటూ జగన్ పై మంత్రి స్వామి ధ్వజం**




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 6)

తాను ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తిరుమలలో తప్పు జరిగిందని మాజీ ముఖ్యమంత్రి జగన్ ఒప్పుకున్నాడని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి శనివారం ఒంగోలు వచ్చినా ఆయన మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి స్థాయిలో చిన్న తప్పు జరిగిన తప్పే అన్నారు. తన తండ్రి హయాంలో జరిగిన అవినీతి కేసులలో కోర్టులు ఇప్పటివరకు తనని ఏమి చేయలేకపోయాయనే భావంతో జగన్ ప్రతి దానిని చులకన భావనతో చూస్తున్నారన్నారు. పైగా తమపైనే పింకు డైమండ్, పచ్చల హారం కుంభకోణాలంటూ లేని ఆరోపణలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర రాజధాని అమరావతి కోసం భూములు ఇచ్చిన రైతాంగం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అమరావతి వేగంగా నిర్మాణం అవుతుందన్నారు. అమరావతి ఎక్కడ నిర్మిస్తే చంద్రబాబుకు పేరు వస్తుందని నెపంతో మూడు రాజధానులు అంటూ జగన్ తన ప్రభుత్వ కాలంలో డ్రామాలు ఆడారన్నారు. అమరావతి ఎంత వేగంగా నిర్మితమవుతుందో తమతో వస్తే జగన్ కు చూపుతామన్నాడు. నిందలు వేయొద్దంటూ హితవు పలికారు.

## చాకిచెర్ల శ్రీ నగర్‌లో ఘనంగా అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, డిసెంబర్ 6) మండలంలోని చాకిచెర్ల శ్రీ నగర్‌లో శనివారం బాబాసాహెబ్ డాక్టర్ .బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం, గ్రామ పెద్దలు ఉద్యోగులు పాల్గొన్నారు. గ్రామ పెద్దలు సుదర్శి చెన్నకేశవులు, తాటితోటి రవికుమార్, ఉద్యోగస్తులు సుదర్శి భాస్కరరావు, దన్నాసి శ్రీహరిరావు, మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి, నాయకులు, సుదర్శి శ్రీనివాసులు, సుదర్శి వెంకటేశ్వర్లు, డోలా సుబ్బయ్య, ఒంగోలు శ్రీనివాసులు, సుదర్శి శేషయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## పట్టణంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు




(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, డిసెంబర్ 6) ప్రపంచ మేధావి, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 69వ వర్ధంతి సందర్భంగా యర్రగొండపాలెం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ రావు భారత్ పార్టీ యర్రగొండపాలెం నియోజకవర్గ ఇంచార్జ్ దర్శి వెంకటేశ్వర్లు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దర్శి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రపంచానికే దిక్సూచి అయిన అంబేద్కర్ గారు తన జీవితాన్ని త్యాగం చేసి మన దేశానికి రాజ్యాంగాన్ని అందించారు. కులమత భేదాలు లేకుండా ప్రతి పౌరుడు సమానత్వంతో జీవించాలని ఆయనే మార్గం చూపించారు. ప్రజలకు హక్కులు, విద్య, ఓటు హక్కు వంటి రాజ్యాధికార బలాన్ని అందించిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారు. నేడు నేను ఈ స్థాయిలో ఉండటానికి కారణం కూడా ఆయన చూపిన మార్గమే అని పేర్కొన్నారు. అలాగే అంబేద్కర్ ఆశయాలను సాధించే దిశగా అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాల్ మనీ కేసులో నిందితులను అరెస్టు చేయాలి

**సోషల్ మీడియాలో వైరల్ కాకుంటే స్పందించరా?**
**ముఖ్యమంత్రి సొంత జిల్లాలో జరిగితేనే అమానుషమా**
**సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి స్వామిని కోరిన దళిత నేత నీలం**



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 6)



జిల్లా కేంద్రమైన ఒంగోలులో కాల్ మనీ కేసులో దళిత మహిళను స్తంభానికి కట్టివేసి కొట్టిన అమానుష ఘటనలో కూటమి ప్రభుత్వం స్పందన మొక్కుబడిగా ఉన్నదని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు కలెక్టరేట్లో శనివారం మధ్యాహ్నం సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామిని నిలదీశారు. ఒంగోలు నెహ్రూ కాలనీలో నివసించే దార్ల మాధురి అను ఒంటరి మహిళ ఇద్దరు పిల్లలతో కలిసి ఇండ్లలో పాచి పనులు చేసుకుంటూ జీవిస్తున్నారన్నారు. ఈ క్రమంలో ఐదు నెలల క్రితం అదే కాలనీలోని బీసీ కులానికి చెందిన సురేఖ అను మహిళ వద్ద 20 వేల రూపాయలు నెలకు పది రూపాయలు వడ్డీ చొప్పున తీసుకుందన్నారు. పది రూపాయలు వడ్డీ చొప్పున మూడు నెలలు నెలకు 2000 చొప్పున నెలకు తిరిగి చెల్లించిందన్నారు. ఆర్థిక ఇబ్బందులు అనారోగ్యంతో రెండు నెలల వడ్డీ చెల్లించ లేదన్నారు. అంతట సురేఖ తన సోదరి శాంతిని పిలిపించి ఈనెల మూడవ తేదీన ఎస్సీ కులానికి చెందిన దార్ల మాధురి ఇంటిలోకి దౌర్జన్యంగా అక్రమంగా ప్రవేశించి మాధురి పై దాడి చేశారన్నారు. కాళ్లు చేతులతో కొట్టి క్రింద పడవేసి నోరు మూసి గుండెలపై కూర్చొని హత్యా ప్రయత్నం చేశారన్నారు. కాళ్ళ వేళ్ళ పడిన మాధురిని వదిలిపెట్టక మరల ఇంటి బయటకు తీసుకువచ్చి నడిరోడ్డులో బహిరంగంగా అవమానించి జుట్టు పట్టుకొని ఈడ్చుకుంటూ లాకెళ్ళారన్నారు. సమీపంలోని భారతి అనే ఆమె ఇంటి వద్దకు తీసుకెళ్లి ఇంటి ముందు ఉన్న ఇనుప స్తంభానికి చేతులు విరిచి తాడుతో కట్టివేశారన్నారు. తరువాత మాధురి చెవికి ఉన్న నాలుగు గ్రాముల బంగారపు జాలర్లను దౌర్జన్యంగా రాబరీ చేశారన్నారు. మరియు ఖాళీ ప్రాంసరీ నోట్ల మీద మాధురి సంతకాలు బలవంతంగా తీసుకున్నారు.అంతట ఆ ఇంటి యజమాని భారతి మందలిం చడంతో సురేఖ శాంతి లు వెళ్లిపోయారన్నారు. ఈ ఘటన ఈ నెల మూడవ తేదీన జరగగా బాధితురాలు తాలూకా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా హాస్పిటల్కు పంపించి మాధురి ఫిర్యాదు మేరకు క్రైమ్ నెంబర్ 750/25 ఎస్సీ ఎస్టీ కేసుగా మొక్కుబడిగా నమోదు చేశారన్నారు. ఈ కేసును ప్రకాశం జిల్లా ఎస్పీ హర్షవర్ధన రాజు మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి రమణ కుమార్ కు ఇన్వెస్టిగేషన్ అప్పజెప్పారన్నారు. మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి ని కేసు గురించి అడగగా తనకు ఫోక్సో కేసులు పెండింగ్ లో ఉన్నాయని తరువాత చూద్దామంటూ దాటవేశారు. ముఖ్యమంత్రి సొంత జిల్లా చిత్తూరులో బిసి కులానికి చెందిన మహిళను వారి బంధువులు అప్పు చెల్లించలేదని చెట్టుకు కట్టివేసినందుకే ఆ వీడియో వైరల్ కావడంతో ముఖ్యమంత్రి స్పందించి ముద్దాయిలను అప్పటికప్పుడు కాల్ మనీ కేస్ కింద అరెస్టు చేయించాడన్నారు. బాధిత మహిళలకు కూడా రెండు లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ప్రకటించా రన్నారు. మన జిల్లా బండ్లమూడి లో మాదిగలపై సాధారణ దాడి జరిగితే సోషల్ మీడియా వైరల్ చేసినందుకే ప్రభుత్వం తరపున జాయింట్ కలెక్టర్ హాస్పటల్ కు వెళ్లి పరామర్శించి కలెక్టర్ రాజా బాబు మంజూరు చేసిన ప్రత్యేక ఆర్థిక సహాయం అందించి వచ్చారన్నారు.పాన్ బ్రోకర్ లైసెన్స్ ఉన్నవాళ్లే వడ్డీ వ్యాపారం చేయాలని చట్టం చెబుతున్నప్పటికీ సమాజంలో సురేఖ లాంటివాళ్ళు చాలామంది పది రూపాయల వడ్డీలు పాచి పని చేసుకునే వాళ్లకు ఇవ్వటం చట్ట విరుద్ధం అన్నారు.

వడ్డీకి ఇచ్చిన డబ్బుల్ని పెద్ద మనుషుల ద్వారా గాని కోర్టులో కేసు ద్వారా గాని వసూలు చేసుకోవాలే కానీ దళిత మహిళపై కిరాయి గూండాల్లాగా అనాగరిక దాడి చేయటం అన్యాయం అన్నారు. తను జిల్లా ఎస్పీ తో మాట్లాడి కాల్ మనీ కేసులో ముద్దాయిలను అరెస్టు చేస్తామని జిల్లా కలెక్టర్ ద్వారా రిలీఫ్ ఇప్పిస్తానని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి స్వామి దళిత నేత నీలం కు చెప్పారు. తరువాత మాధురి అనే దళిత మహిళపై దాడి జరిగిన నెహ్రూ కాలనీ లోని సంఘటన స్థలానికి వెళ్లి స్థానిక ప్రత్యక్ష సాక్షులను విచారించారు సంఘటన జరిగిన ప్రాంతాన్ని పరిశీలించారు. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిని కలిసిన వారిలో మాల మహానాడు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దారా అంజయ్య, కాకుమాను, ఎర్రమల శ్రీనివాసరావు, గొల్ల అంజిబాబు ఉన్నారు.

# అంబేద్కర్ రాజ్యాంగం అందరికీ అనుకరణీయం

**ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు**
**అంబేద్కర్ రిజర్వేషన్ల ద్వారానే మేము ఈ స్థాయిలో ఉన్నాం**
**ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్**
**బి ఆర్ అంబేద్కర్ కి ఘన నివాళులు**





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 6)

రాజ్యాంగ నిర్మాత బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని అందరికీ అనుకరణీయమని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు అన్నారు. శనివారం ఒంగోలు ఎన్జీవో భవనంలో మాదిగ సంక్షేమ పోరాట సమితి ఆధ్వర్యంలో 69వ అంబేద్కర్ వర్ధంతి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ స్ఫూర్తిని తీసుకొని రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాసంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నాయన్నారు. చదువు ద్వారానే ఉన్నత శిఖరాలకు ఎదగవచ్చని ఆయన ఆకాంక్షించారు. ఒంగోలు నగరంలో ఈపాటికి మూడు కోట్ల నిధులతో అంబేద్కర్ భవనాన్ని ఆధునీకరణ చేశామన్నారు. దీంతోపాటుగా మరో 75 లక్షలు రూపాయలతో అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేసి అంబేద్కర్ జయంతి నాటికి సంసిద్ధం చేయాలన్నారు.మాదిగ సంక్షేమ భవనం లేదా జగజ్జీవన్ రామ్ పేరుతో భవనాలను నిర్మించాలని సుజన్ మాదిగ ఎమ్మెల్యే జనార్దన్ దృష్టికి తీసుకురాగా స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబేద్కర్ జగజ్జీవన్ రామ్ ఇద్దరు దేశానికి సేవ చేశారని వారి పేరున భవనాలు నిర్మించడం ప్రభుత్వం బాధ్యతగా తీసుకుంటుందన్నారు. ఈపాటికి అంబేద్కర్ భవన ఆధునీకరణ పూర్తయిందని అదేవిధంగా మీరందరూ ఐక్యంగా ఉంటే జగజ్జీవన్ రామ్ పేరున ఒంగోలు నగరంలో భవన నిర్మాణానికి చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు. దీంతో పాటుగా ఒంగోలు నగర అభివృద్ధి పనులు శరవేగంగా నగర అభివృద్ధికి అందరూ తోడ్పాటు అందించాలని కోరారు. ఇంత పెద్ద ఎత్తున అంబేద్కర్ వర్ధంతి జరిపిన సుజన్ మాదిగను ప్రత్యేకంగా అభినందించారు.సంతనూతలపాడు శాసనసభ్యులు బిఎన్ విజయ్ కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ పుట్టిన కాలం మంచి రోజులని ఆయన రిజర్వేషన్లను సంపాదిస్తేనే ఈరోజు మేము ఎమ్మెల్యేలుగా అయ్యామన్నారు. అంబేద్కర్ గురించి ప్రతి ఒక్కరు తెలుసుకొని ఆయన మార్గాన్ని అనుసరించాలని కోరారు. రాష్ట్ర లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ పూర్తయిందనినదళిత బహుజనుల సంక్షేమం కోసం ప్రభుత్వాలు పాటుపడుతున్నాయని దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాష్ట్ర మాల సంక్షేమ ఆర్థిక కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పెదపూడి విజయ్ కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం అందరం పాటుపడాలన్నారు. నేను ఈ స్థాయిలో రాజకీయ పార్టీలో అదేవిధంగా రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్గా ఉండటానికి అంబేద్కర్ పెట్టిన బిక్ష అని ఈ సందర్భంగా గంటపదంగా తెలియజేశారు. రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ చైర్మన్ నూకసాని బాలాజీ మాట్లాడుతూ అంబేద్కర్ అందరివాడని ఆయన చూపిన మార్గాన్ని అనుసరిస్తే అద్భుతాలు సృష్టించవచ్చున్నారు. రాష్ట్ర అధ్యక్షులు కొమ్మ సుజన్ మాది అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో సమాజంలో విశిష్ట సేవలు అందజేసిన డాక్టర్లు మరియు స్వచ్ఛంద సంస్థలు వారికి అంబేద్కర్ పేరున సామాజిక పరివర్తన అవార్డులన శాసనసభ్యుల చేతుల మీదుగా అందజేశారు. తొలుత అంబేద్కర్ చిత్రపటానికి పూలదండలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, జిల్లా రెవిన్యూ అధికారి బి.సిహెచ్. ఓబులేసు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ. అర్జున్ నాయక్, ఒంగోలు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాచగొర్ల వెంకట్రావు,ప్రముఖ కవి ఎజ్రా శాస్త్రి, కత్తి కళ్యాణ్, టిడిపి ఎస్సీ సీనియర్ నాయకులు కొమ్మూరి రవిచంద్ర,డాక్టర్లు చాపల వంశీకృష్ణ, రిచర్డ్స్, స్వచ్ఛంద సంస్థ ఆకురాతి అశ్విని కుమారి, బలగం రాదా, ఫిలిం డిస్ట్రిబ్యూటర్ వీరబోయిన రజిత, చీమకుర్తి జడ్పిటిసి వేమా శ్రీనివాసరావు, ఎమ్మెస్ పి ఎస్ ప్రతినిధులు గద్దే.త్యాగరాజు, కొలకలూరి విజయ్ కుమార్ తేళ్ల జయరాజ్, బండారు సురేష్ పొగడ్త నారాయణ కొలకలూరి బాలాజీ రావు, తదితరులు పాల్గొన్నారు.







On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com